ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

మంగళవారం 06, మే 2025 16 పేజీలు




2వ పేజీలో...

## కర్రెగుట్ట కొండపై పేలిన ఐఈడీ బాంబు

### ఇద్దరు జవాన్లకు గాయాలు

చర్ల, ప్రభాతవార్త : బీజాపూర్, ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో నక్సలైట్లపై జరుగుతున్న ఆపరేషన్ సోమవారం 14వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో నక్సల్స్ అమర్చిన ఐఈడీ పేలి ఇద్దరు ఎస్టీఎఫ్ సైనికుల చేతులు, కాళ్ళకు తీవ్రగాయాలు

# మక్కరైతు.. బొక్క బోర్లా

నా "జీవీడు" కంపెనీ పేరుతో నాసిరకం విత్తనాల సరఫరా..

లబోదిబోమంటున్న రైతులు..

కనిపించని కంపెనీ


ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : మొక్క జొన్న రైతుల శ్రమ,పెట్టుబడి నా"జీవీడు"కంపెనీ నాసిరకం విత్తనాలతో బొక్కబోర్లా పడేసింది.విత్తనోత్పత్తికి రైతులను ఫణంగా పెట్టి కంపెనీ నట్టేట ముంచింది.నా "జీవీడు" కంపెనీ ఉమ్మడి జిల్లాలో విత్తనోత్పత్తికి రైతులకు ఫౌండేషన్ సీడ్స్ ను సరఫరా చేసింది.రైతుల పొలాల్లో పండిన మొక్కజొన్నలను తిరిగి 5 కేజీల సంచులలో నింపి సర్టిఫైడ్ సీడ్ పేరుతో రైతులకు తిరిగి విత్తనాలను సరఫరా చేస్తుంటారు.ఇలా రైతుల పొలాల్లో పండిన విత్తనాలను విక్రయించడం ద్వారా కంపెనీ కోట్లాది రూపాయలు గడిస్తోంది.ఫౌండేషన్ సీడ్ ను సరఫరా చేసే సమయానికి ముందే పరిశోధన కేంద్రంలో విత్తనాలను పరీక్షించి రైతులకు విక్రయిస్తుంటారు. జన్యుపరమైన లోపాలు ఏమైనా ఉంటే వాటిని సరిచేయాల్సి ఉంది.కానీ అలాంటి పరీక్షలు ఏమి చేయకుండానే నా "జీవీడు"కంపెనీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతులకు అంటగట్టి నష్టాలకు గురిచేసింది.ఈ కంపెనీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు కర్ణాటక,మహారాష్ట్రలో సైతం విత్తన వ్యాపారం చేస్తోంది.

### రైతులను నమ్మించి...

తమ నా "జీవీడు"కంపెనీ ఫౌండేషన్ విత్తనాలు ఎకరానికి 25 నుంచి 30 క్వింటాల దిగుబడి వేస్తోందని సదరు కంపెనీ నమ్మబలికింది.వీటిని సాగు చేయడం ద్వారా వచ్చిన మక్క ను క్వింటా మొక్కజొన్నను రూ.3500 ల నుంచి రూ.4 వేలకు తామే కొనుగోలు చేస్తామని సగటున ఎకరానికి రూ.80 వేల రూపాయల ఆదాయ వేస్తోందని అన్నదాలలో ఆశ కల్పించి, కంపెనీ












## ఆహ్లాదం పంచేలా బాలలసందనం సుందరీకరణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**బాలలసదనం అభివృద్ది పనులను పరిశీలించిన కలెక్టర్**

ఖమ్మం, మే 05, ప్రభాతవార్త : విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ బాలలసదనం ను సందర్శించారు. ప్రభుత్వ విద్యలో వివిధ తరగతుల పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన










# మక్క రైతులు బొక్కబోర్లా...

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతినిధులు గ్రామాల వెంట తిరిగి రైతులను నమ్మించారు. ప్రతినిధుల ప్రచారాన్ని నమ్మి రైతులు ఉమ్మడి జిల్లాలో 10 వేల ఎకరాల్లో ఈరకం కంపెనీ విత్తనాలను సాగు చేశారు.ప్రధానంగా జిల్లాలో కామేపల్లి,కారేపల్లి, కొనిజర్ల,చింతకాని, ఖమ్మం రూరల్, వైరా, ఏన్కూరు, బోనకల్ తదితర మండలాల్లో రైతాంగం సాగు చేశారు.కంపెనీ ఒప్పంద ప్రకారం రైతులు దుక్కి దున్నే సమయంలో రూ.10 వేలు,విత్తనాలు నాటేటప్పుడు రూ.15 వేలు ఇస్తామని నమ్మబలికారు.మొక్కజొన్న ఫైర్ కు సోకే అన్ని రకాల చీడపీడల కు క్రిమిసంహారక మందులను ఉచితంగా సరఫరా చేస్తామని కంపెనీ ఉద్యోగులు ఆశ కల్పించారు.వాటితో పాటు మొక్కజొన్నల ఫైర్ కు మొక్కల వెంబడి వచ్చే పిలకలని తొలగించడానికి అయ్యే కూలీలా ఖర్చులు సైతం తమ కంపెనీదేనని భరోసా కల్పించారు.నా "జీవీడు" కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన హామీలను రైతులకు అమలు చేయలేదు.పంట సాగు అవుతున్న సమయంలో తమ ప్రతినిధులు పర్యవేక్షిస్తారని రైతులకు తగు సలహాలు,సూచనలు చేస్తారని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు.కంపెనీ ప్రతినిధులు, రైతులు పంట సాగు చేస్తున్న సమయంలో కనిపించకుండా పోయారు.రైతులు అప్పులు తెచ్చి పంటను సాగు చేశారు.తీరా మొక్కజొన్న కంకికి 10 నుంచి 15 గింజలకు మించి రాలేదు.గింజ ఉత్పత్తి సరిగా లేకపోవడంతో ఏకరానికి 2 నుంచి 3 క్వింటాల కు మించి దిగుబడి రాలేదు.దింతో మక్క పంట సాగు చేసిన రైతులు అప్పుల ఊబిలో కురుకు పోయారు.కొనిజర్ల మండలంలోని మంగాపురం లో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని,అక్కడికి పండించిన పంటను తెచ్చి విక్రయించమని కంపెనీ ఉద్యోగులు చెప్పారు.తీరా అక్కడికి వెళ్తే నిరాకరించారు.మొదట చేసుకున్న ఒప్పందం ప్రకారం రైతుల పంట పొలాల్లోనే మక్కను కొనుగోలు చేస్తామని చెప్పిన సదరు కంపెనీ ఉద్యోగులు,జిల్లాలో అదృశ్యమయ్యారు.

**రైతు సంఘాల డిమాండ్....**

అధిక దిగుబడుల పేరుతో రైతులను మోసగించిన నా"జీవీడు"కంపెనీ పై చర్యలు తీసుకుని నష్టపోయిన మక్క రైతులను ఆదుకోవాలని ఆయా రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**సామా సంజీవ రెడ్డి(కామేపల్లి, అడవిమద్దులపల్లి.. మక్కరైతు)**

నాసీరకం విత్తనాలను సరఫరా చేసి నా "జీవీడు"కంపెనీ తమని నట్టేట ముంచింది.ఆ కంపెనీపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేకూర్చాలి. రైతులతో కుదుర్చుకున్న ఒప్పందాలను అకంపెనీ తుంగలో తొక్కింది.దిగుబడి రాక అప్పుల పాలు అయ్యాం.



# కర్రెగుట్ట కొండపై పేలిన ఐఈడీ బాంబు

(మొదటి పేజీ తరువాయి..)

అయ్యాయి. వెంటనే సైనికులను శిభిరానికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హెలికాప్టర్ ద్వారా బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన జవాన్లు థాన్సి ంగ్, అమిత్పాండేలు అని బలగాల ఉన్నతాధికారులు తెలియజేశారు. ప్రస్తుతం గాయపడిన జవాన్ల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, మెరుగైన చికిత్స సేవలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# మే 20న జరిగే అఖిల భారత సమ్మెను జయప్రదం చేయండి

**-సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు**



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

మే 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని చెన్నుపాటి హమాలి వర్కర్స్ యూనియన్, కార్మికులు మేనేజర్లను సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. జిసిసి హమాలి వర్కర్స్ యూనియన్ డివిజన్ మేనేజర్ కు సమ్మె నోటీసులు అందజేశారు.అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ ఈవోకు, ఐకెపి వివో ఏలు వెలుగు ఏపీఓకు,గవర్నమెంట్ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ బాధ్యులు హాస్పటల్ సూపరెంటెండెంట్కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ .. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకురావడం జరిగిందని, ఇది కార్మిక వర్గానికి తీవ్ర నష్టమని అన్నారు. కనీస వేతనం చట్టం అమలు చేయాల్సిన ప్రభుత్వాలు వేతనాలు తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. సంఘటిత అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని విమర్శించారు. కార్మికులు ఉద్యోగులు సమస్యలు పరిష్కారం కోసం మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి, ఎస్.అజయ్ కుమార్, రమాదేవి, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదం పంచేలా బాలలసందనం సుందరీకరణ

(మొదటి పేజీ తరువాయి..)



బాలల సదనం పిల్లలను కలెక్టర్ అభినందించారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అన్ని రంగాలలో గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సమ్మర్ విడిదికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం బాలల సదనం సుందరీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవనాలకు వాల్ పెయింటింగ్, స్థలం చదును, శిథిలమైన గదుల తొలగింపు వలన సువిశాలమైన ప్లే గ్రౌండ్ రావడంతో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టులను పరిశీలించారు. భవనాలకు పిల్లల మనస్సు ప్రశాంతంగా ఉండే చిత్రాలను చిత్రీకరించాలని, ఏసీ పనులను, మొక్కల పెంపు, గ్రీనరి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఇఇ కృష్ణ లాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలను రద్దు చేయాలి

**-ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సీతాలక్ష్మి**




**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా 7 తారీకు హైదరాబాదులో జరిగే మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి.సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అందాల పోటీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి.సీతాలక్ష్మి మాట్లాడుతూ .. మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు, హత్యలు నియంత్రించే దానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందాల పోటీల పేరుతో రూ.255 కోట్లు ఖర్చు పెడుతున్నారని, మీరు హామీలు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయండని, మిస్ వరల్డ్ పోటీలకు ఖర్చుపెట్టే డబ్బు చదువుకునే అమ్మాయిలకు, ఉపాధి కల్పించండని హితవు పలికారు. మీరు జరుపుతున్న అందాల పోటీలు ఎవరికోసం ఉపయోగపడుతుందని ప్రశ్నించారు. ప్రతి కుటుంబంలో మహిళలకు రూ.2500లు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు.వృద్ధులు, వితంతువులు పెన్షన్లు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, మీరు ఇచ్చిన 6 గ్యారంటీలు పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్లో ప్రతి మహిళకు రూ.2500 అమలు చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షురాలు నాదెళ్ళ లీలావతి, ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు జి .రాధ, జి నాగలక్ష్మి, డి.కనక శ్రీ, కే.రమణ, సి.హెచ్.హైమావతి, టీ. లక్ష్మి,గంగ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం.నాగరాజును సోమవారం బీఆర్ఎస్ నాయకులు పోలీసు స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ... సీఐ నాగరాజు విధి నిర్వహణలో నిమగ్నమై ప్రజల మన్ననలు పొందుతారని, భద్రాచలం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ నాయకులు, యువజన,విద్యార్థి విభాగం, సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

# అంతరాష్ట్ర మోటర్ సైకిల్ దొంగ అరెస్టు

**- వివరాలు తెలిపిన డిఎస్పీ సతీష్‌కుమార్**





**అశ్వారావుపేట రూరల్, మే 5 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట పోలీసుల వాహన తనిఖీలలో అంతరాష్ట్ర మోటారు సైకిళ్ళ దొంగ పట్టుబడ్డాడు. ఈ మేరకు దొంగను, దొంగిలించబడిన వాహనాలను సోమవారం డిఎస్పీ సతీష్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద మీడియా ముందు హాజరు పర్చారు. డిఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం స్థానిక ఎస్సై అఖిల తన సిబ్బందితో భద్రాచలం రోడ్డులో పెట్రోల్ బంకు సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా పేటలో దొంగిలించిన మోటారు సైకిల్‌తో పరారౌతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సదరు వ్యక్తి ఎపిలో ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన ఆటో డ్రైవరు గా పనిచేసే ముత్యాల.గణేష్‌గా గుర్తించారు. ఈ క్రమంలో పోలీసులు తమ్మదైన శైలిలో విచారించగా 10 మోటారు సైకిళ్ళు దొంగతనం చేసినట్లుగా చెప్పి ఇందులో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో3, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 1, పక్క రాష్ట్రం అయిన ఎపిలోని తడికలపూడి పోలీస్ స్టేషం పరిధిలో 6 దొంగిలించినట్లు తెలిపాడు. గణేష్ మద్యానికి, జల్సాలకు, వ్యసనాలకు అలవాటుపడి వచ్చే ఆదాయం అతని అలవాట్లకు, జల్సాలకు సరిపోక పోవడంతో సుమారు గత 6 నెలల నుండి మోటారు సైకిల్ లను దొంగతనాలు చేస్తున్నాడు. అట్టి మోటారు సైకిల్ లను పోలీసు వారు పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకుని ముద్దాయిని రిమాండ్ కు తరలించినారు. తెలంగాణలో దొంగిలించినవి ఆంధ్రాలో, ఆంధ్రాలో దొంగిలించినవి తెలంగాణాలో నెంబర్ ప్లేట్లు మార్చి అమ్మేందుకు ప్రయత్నం చేయడం, బస్టాండ్, సంతలు, దుకాణాలు, రద్దీగా ఉండే ప్రదేశాలలో నిలిపి ఉన్న వాహనాలను నకిలీ తాలపు చెవులతో తస్కరించడమే నిందితుడి పని అని డిఎస్పీ తెలిపారు. చాకచక్యంగా దొంగను పట్టుకోవడం లో ప్రతిభ కనబర్చిన అశ్వారావుపేట పోలీసులను డిఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ నాగరాజు, ఎస్ఐలు యయాతిరాజు, అఖిల, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రరావు, కానిస్టేబుల్ వేంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# 111.574 కిలోల గంజాయి పట్టివేత

**- ఇరువురు అరెస్ట్**

**- గంజాయి విలువ రూ. 55,87 లక్షలు**



**ఇల్లందు, మే 5, ప్రభాతవార్త:**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని 111.574 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి వివరాలను వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు బొజ్జాయిగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద ఇల్లందు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా కొత్తగూడెం నుంచి ఇల్లందుకు వస్తున్న ఆటో, పల్సర్ ద్విచక్ర వాహనాలను ఆపి తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వారిని విచారించగా జహీరాబాద్ కు చెందిన రాజు కుమార్ రాథోడ్ ఆదేశాల మేరకు ఒడిశా కు చెందిన కవటం అలియాస్ ధారా అలియాస్ సందీప్ కుమార్ అలియాస్ రమేష్, సంజు సాయి అలియాస్ ప్రదేశ్ బిస్వాల్ వద్ద నుంచి జహీరాబాద్ కు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టుబడిన 111.754 కిలోల గంజాయి విలువ సుమారుగా రూ. 55. 87 లక్షలు ఉంటుందన్నారు. ఇరువురిని అదుపులోకి తీసుకోని రిమాండ్ కు తరలించామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అదేవిదంగా ఆటో, ద్విచక్ర వాహనం, 3 సెల్ ఫోన్లు, జియో నెట్వర్క్ రూటర్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ప్రభుత్వ నిషేధిత గంజాయి అమ్ముకాలు, రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గంజాయిని పట్టుకున్న ఇల్లందు సీఐ, సిసిఎస్ సీఐ, ఇల్లందు ఎస్ఐ లను డిఎస్పి అభినందించారు. ఈ సమావేశంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీకి సమ్మె నోటీసు అందజేసిన జేఏసీ నాయకులు

**కొత్తగూడెం, మే 5 - ప్రభాతవార్త:**



బొగ్గుపరిశ్రమ రక్షణ,నూతన బొగ్గు గనులు,4లేబర్ కోడ్ ల రద్దు,. కనీస వేతనం 26వేలు, సమాన పనికి సమాన వేతనం తదితర 17డిమాండ్ల పరిష్కారం కై సింగరేణిలో ఈనెల 20న సమ్మె చేసేందుకు సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఈ మేరకు హైదరాబాదులో సింగరేణి భవన్ లో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంను కలిసి సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది.సమ్మె నోటీసును ఇచ్చిన వారిలో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహమ్మద్, జీఎల్‌బీకేఎస్ ఇఫ్టూ జనరల్ సెక్రెటరీ జె.సీతారామయ్య, తెలంగాణ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కామెర గట్టయ్య, ఏఐఎఫ్‌టీయూ అధ్యక్షులు జి. రాములు, టీఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ మణిరాంసింగ్, ఎస్‌జీకేఎస్ అధ్యక్షులు మహేందర్ లు ఉన్నారు.సమ్మె నోటీసును డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సెంట్రల్ డి శ్రీనివాసులు కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలరక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో ప్రధానంగా సింగరేణిలో బొగ్గు బ్లాక్ లను అమ్ముకానికి కేంద్ర ప్రభుత్వం. పూనుకుందని కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా కొన్ని కార్మిక సంఘాలు వ్యవహరించటం అన్యాయ మైందన్నారు.లాభాలతో నడుస్తున్న సింగరేణి సంస్థలో నూతన భూగర్భ గనులకు అనుమతించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న 35,000 మంది కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల ను పెంచాలని, అసంఘటిత కార్మికులకు కనీస వేతనం 26 వేల చెల్లించాలని,కార్మిక వర్గం మనుగడకు ముప్పు తెస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం రద్దు చేయాలని తదితర 17 డిమాండ్లతో 20న సింగరేణి కార్మిక సంఘాలు సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది.కార్యక్రమంలో టిఎన్టియుసి అధ్యక్షులు బోసు కార్మిక సంఘాల నాయకులు ఏదుకొండలు,కృష్ణ, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# వడదెబ్బకు గురై వ్యక్తి మృతి

**కారేపల్లి,మే 05 ప్రభాతవార్త:**



సింగరేణి మండలం గంగారం తండకు చెందిన భూక్యా సోమ్లా (59) వడదెబ్బ తాకి ఆదివారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వివరాల్లోకెళితే స్థానికుల వివరాల ప్రకారం.. గత కొన్ని రోజుల నుండి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనికి వెళ్తున్నాడని,శనివారం కూడా ఉపాధి హామీ పనికి వెళ్లారని అన్నారు.ఎండలో పనిచేయడం వల్ల వడదెబ్బ తాకిందని ఆదివారం సాయంత్రం ఇంటి వద్ద మృతి చెందారని స్థానికులు తెలిపారు.మృతునికి భార్య కమలి,కుమారుడు భూక్య బావ్సింగ్,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# గ్యాస్ లీకైన సంఘటనలో నాలుగుకు చేరిన మృతుల సంఖ్య

**తల్లాడ, మే 05, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ లీకైన సంఘటనలో మృతుల సంఖ్య 4కు చేరుకుంది. వారం రోజుల క్రితం పాత మిట్టపల్లిలో వినోద్‌కుమార్ ఇంట్లో గ్యాస్ లీకైన సంఘటనలో మొదటి రోజు తన కుమారుడు, నాయనమ్మ మృతిచెందగా మూడు రోజుల అనంతరం మరో కుమారుడు మృతిచెందగా, సోమవారం చికిత్స పొందుతూ 9 ఏళ్ళ నిక్సీ మృతిచెందింది. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరగా గ్రామంలో విషాదం నెలకొంది.

# పేకాట స్థావరంపై సీఐ సత్యనారాయణ దాడి!

**- ఎనిమిది మంది అరెస్ట్**

**- ఒకరు పరారీ**



**ఇల్లందు టౌన్, మే 5, ప్రభాతవార్త:**

ఇల్లందు మండలం కట్టుగూడెం గ్రామంలోని పాత పెంకు ఫ్యాక్టరీలో పేకాట ఆడుతున్న గుట్టును పోలీసులు ఛేదించారు. సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పక్కా సమాచారంతో జరిగిన ఈ దాడిలో ఎనిమిది మంది స్పాట్‌లో అరెస్ట్ కాగా, ఒకరు పరారీలో ఉన్నారు. ఈ దాడిలో రూ.46,000 నగదు, 8 సెల్ ఫోన్లు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. మొత్తం 9 మంది మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు.పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదు.ఇలాంటి చర్యల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాంఅనిసీఐ బత్తుల సత్యనారాయణ హెచ్చరించారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

# అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తాం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం,ప్రభాతవార్త : వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ వ్యక్తిగత సమస్యలు మరియు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి గిరిజన దర్బార్ లో దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన కుటుంబాలకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు.సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన దర్బార్ ప్రారంభానికి ముందు సంబంధిత యూనిట్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం, వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల



సమస్యలు, పోడు భూముల పట్టాల కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు మోటార్లు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించు కోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, వ్యవసాయంనకు నీటి వసతి కల్పించుకోవడానికి బోర్లు అనుమతి కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు మరియు మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వృద్ధాప్యపు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్ ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్యంతర శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించడం కొరకు, గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు తో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ ఉదయభాస్కర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎల్ టి ఆర్ డీటి మణిధర్, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, హెచ్ ఇ ఓ లింగా నాయక్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, మరియు వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది నరేందర్, సౌమ్య, సమ్మక్క, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పునఃప్రారంభంలోపు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త : ప్రస్తుతం గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు వేసవి సెలవులు ఉన్నందున విద్యార్థినీ విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాలలో నెలకొన్న సమస్యలు త్వరగా పరిష్కరించే విధంగా మరమత్తులు చేయించాలని ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల మరియు గ్రంథాలయంలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో మైనర్ రిపేర్లతో పాటు విద్యార్థినిల సౌకర్యార్థం నిర్మాణం చేపడుతున్న డైనింగ్ హాల్ పనులు, గ్రంథాలయంలో పాటకుల కోసం నిర్మాణం చేపడుతున్న రీడింగ్ రూమ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పాఠకులు విశ్రాంతిగా కూర్చుని పేపర్లు చదివే విధంగా రీడింగ్ రూమ్ తయారు కావాలని, డైనింగ్ హాల్ నిర్మాణంతోపాటు పాఠశాల చుట్టూ మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే డ్రైనేజీలు గాని, ప్యాచ్ వర్క్స్ పనులు పూర్తి కావాలని, పాఠశాలలో తెరిచే లోపల ఏ పాఠశాలలో మైనర్ రిపేర్లు కానీ మేజర్ రిపేర్లు కానీ ఉన్నట్లు నా దృష్టికి రాకూడదని అందుకు సంబంధిత ఇంజనీర్లు హెచ్ఎం వార్డెన్ లతో సమన్వయంతో ఉండి నిర్మాణం పనులు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ టి డి వో అశోక్ కుమార్, డి ఈ హరీష్, టీఏ శ్రీనివాస్, గ్రంథాలయం అధికారి జాని తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో ప్రతిభ చూపిన హోంగార్డ్ కూతురుని అభినందించిన సీఐ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన మార్కులు సాధించిన భద్రాచలం హోంగార్డ్ పఠాన్ కూతు రు వ ఠాన్ బూ స్త్రాత స్లీ వ్ ం నం భద్రాచలం సీఐ ఎం.నాగరాజు సోమవారం తన ఛాంబర్లో అభినందించారు. తస్లీమ్ దివ్య హై స్కూల్లో విద్యనభ్యసించగా పది పరీక్షల్లో 600ల మార్కులకు గాను 550 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ ... పై చదువులలో కూడా ఇదే స్థాయిలో రాణించి తన తల్లిదండ్రులకు మంచి పేరుప్రతిష్టతలు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. విద్య విషయంలో ఏ అవసరం ఉన్నా నా సహాయ సహకారం తప్పకుండా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు

**-పట్టణ సీఐ ఎం.నాగరాజు**




భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : ఐపీఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా భద్రాచలం పట్టణంలో బెట్టింగ్ లాంటి వాటిపై పోలీసు శాఖ నిఘా ఉంచిందని భద్రాచలం పట్టణ సీఐ ఎం.నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని, దీని వలన జీవితాలు రోడ్డున పడతాయని, ఆర్థికంగా దెబ్బతిని అప్పుల పాలు అయ్యి బ్రతుకులు చిన్నాభిన్నం అయ్యే పరిస్థితి నెలకొనే ప్రమాదం ఉందని, కావున యువత బెట్టింగ్ లాంటి వ్యసనాలకు అలవాటు పడవద్దని సూచించారు. బెట్టింగులకు పాల్పడే బెట్టింగ్ నిర్వహకులు, మధ్యవర్తులు ఎవరైనా ఉంటే అలాంటి వారి సమాచారం స్థానిక పోలీసులకు ఇవ్వాలని, లేదా డయల్ 100కు గాని, 8712682105ను సంప్రదించి తెలపాలని కోరారు.

## పిడుగుపాటుకు గురై మృతిచెందిన పశువులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**-సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జిన్నగట్ట గ్రామానికి చెందిన అపక రామారావు యొక్క 3 పశువులు ఇటీవల వచ్చిన వర్షం కారణంగా పిడుగు పడి మృతి చెందాయని, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వం ఆర్థికంగా సహకరించి ఆదుకోవాలని సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. ఈ విషయమై సంబంధిత మండల రెవిన్యూ అధికారి, గ్రామపంచాయతీ అధికారులతో మాట్లాడారు. పశువుల డాక్టర్ లిఖిత పంచనామా చేసి పోస్టుమార్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ .. అపక రామారావు కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ ఏమైనా ఉంటే మేము మాపై అధికారి దృష్టికి తీసుకుని వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశువుల హాస్పిటల్ సిబ్బంది సంబంధిత యాజమాని అపక రామారావు, అపక రంగయ్య, రామకృష్ణ, బోజ్జి, కుర్సం రాజు, నారాయణ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**-మండల విద్యాధికారి తోటమల్ల రమ**


భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన సమ్మర్ క్యాంపు సోమవారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు మండల విద్యాశాఖాధికారి తోటమళ్ళ రమ ప్రారంభించారు. ఇందులో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ .. మాట్లాడుతూ విద్యార్థులు సమ్మర్ క్యాంపులో నేర్పించేటటువంటి కోకరికులర్ ఆక్టివిటీస్ని నేర్చుకోవాలని, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో నృత్యాలు ఆటలు, చిత్రలేఖనము, యోగ మొదలైన విషయాలను నేర్పిస్తారని,కావున విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపీ యుపిఎస్ జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల యొక్క వ్యక్తిగత నైపుణ్యాలను వెలికితీయడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వాలంటీర్స్,60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని పలువురు టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు సోమవారం సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామోదర్‌రావు మాట్లాడుతూ .. తెలుగు దేశంపార్టీ పేద బలహీన వర్గాల అభ్యున్నతికోసం, పనిచేసేపార్టీ అని,రూ.2లకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో హక్కు, 33 శాతం రిజర్వేషన్, మహిళా విశ్వవిద్యాలయాలు, డ్వాక్రా గ్రూపులు, ముస్లీం, మైనారిటీల సంక్షేమం,హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దటంలో తెలుగు దేశంపార్టీ భాగస్వామ్యం ఉందని అన్నారు. ప్రతి కార్యకర్త సంక్షేమంకోసం రూ.5 లక్షల భీమా సౌకర్యం కల్పించిన ప్రపంచ రాజకీయ పార్టీల స్థాయి లోనే ఏకైకపార్టీ టీడీపీ అని కొనియాడారు. కావున దుమ్ముగూడెం మండలంలో పార్టీని బలోపేతం చేయటంలో ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో కెల్లా వేణుగోపాల్, పాతూరి ప్రసాద్, శివ రామకృష్ణ, పీ.అనిల్, రామ్మోహన్,బి.పవన్, కే.రామకృష్ణ, శ్రీనివాస్ రావు, కాంతారావు, బర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## టేకు కలప పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామ సమీపంలో అక్రమంగా దాచి ఉంచిన టేకుకలప ను అటవీశాఖ అధికారులు సోమవారం దాడి చేసి స్వాధీనపరుచుకున్నారు దుమ్ముగూడెం ఎఫ్ఆర్ఓ కమల ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించగా అక్రమంగా దాచి ఉంచిన సుమారు లక్ష 25 వేలు విలువచేసే 9 టేకు దిమ్మలను స్వాధీనపరచుకొని దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు.. ఈ దాడుల్లో దుమ్ముగూడెం అటవీ రేంజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజి ప్రియదర్శిని అకాల మృతి - బార్ సంతాపం

**కొత్తగూడెం లీగల్, మే 5 - ప్రభాతవార్త:**

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ ఎంజి ప్రియదర్శిని ఆదివారం హఠాన్మరణం చెందడం అనేది న్యాయ వ్యవస్థకు తీరని లోటుగా మారింది. ఈ విషాదకర సందర్భంలో, ఆమె ఆత్మకు నివాళులర్పించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల సంఘం తరఫున సోమవారం అత్యవసర సంతాప సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లైబ్రరీ హాల్లో సంఘం అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. సభ ప్రారంభంలో జస్టిస్ ప్రియదర్శిని చిత్రపటానికి పూలమాలలు వేసి న్యాయమూర్తులు, న్యాయవాదులు నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల మోనం పాటించారు. ఈ సంతాప సభలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, అదనపు సివిల్ జడ్జి కె. కవిత, డీఎల్ఎస్ కార్యదర్శి ఎం. రాజేందర్, జూనియర్ సివిల్ జడ్జీలు సుచరిత, సాయిశ్రీ, బి. రవికుమార్, బార్ ఉపాధ్యక్షుడు జే. గోపికృ ష్ణప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు




సహాయ కార్యదర్శి కాసాని రమేష్ కోశాధికారి కె. చిన్నికృష్ణ మహిళా కార్యదర్శి అడపాల పార్వతి క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్, గ్రంథాలయ కార్యదర్శి మాలోత్ ప్రసాద్ సహా అనేక మంది సీనియర్‌జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. జస్టిస్ ప్రియదర్శిని ఆత్మకు శాంతి చేకూరాలని భద్రాద్రి కొత్తగూడెం న్యాయవాదుల సంఘం కోరుకుంటుంది.

# గ్రామ గ్రామాన బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు**

**కొత్తగూడెం, మే 5 - ప్రభాతవార్త:**

గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉందని మాజీ శాసనసభ్యులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పాల్వంచ కృతింగా రెస్టారెంట్లో సంఘటన, సంరచన పేరుతో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు ధర్మారావు పాల్గొని ప్రసంగించారు. పోలింగ్ బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని, ఈనెల 15 లోపు పోలింగ్ బూత్ కమిటీలు, మండల కమిటీలను పూర్తిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో పేదల అభివృద్ధె ద్యేయంగా అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ తొలగించిన తర్వాతే ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాల ప్రజలకు ఈరోజు సంక్షేమ పథకాల అందుతున్నాయని గుర్తు చేశారు. బలమైన ప్రజాస్వామ్య నిర్మాణమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.



తెలంగాణలో రాబోయే రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీకి పట్టంకట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకారీ యాప సీతయ్య మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మ, సంస్థ గత ప్రబారి జల్లారపు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కష్టజీవులను ఐక్యం చేసిన కార్ల్ మార్క్స్ సిద్ధాంతం

**- మార్క్సిజలమే ప్రపంచ మానవాళికి దిక్సూచి**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, మే 5 - ప్రభాతవార్త:**

పెట్టుబడి దారులకు సాగిస్తున్న దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు, కష్టజీవులను ఏకం చేసే సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి, మానవ శ్రమకు విలువ చేకూర్చిన మహామేధావి కార్ల్ మర్క్స్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మార్క్ 207వ జయంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో సోమవారం మార్క్స్ చిత్రపతానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాలికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూలించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు పార్టీలకు కలం చెల్లిందన్న వారికి చైనా విప్లవం సరైన సమాధానం చెప్పిందని, చైనా,



క్యూబా, వియత్నాం వంటి దేశాలు సోసిలిస్టు మార్గంలో ముందుకు పోతున్నాయన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంత కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మార్క్స్ అడుగుజాడల్లో నేటితరం కమ్యూనిస్టులు డుచుకోవాలని, తద్వారా కమ్యూనిజాన్ని మరింతగా విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, దారా శ్రీనివాస్, సురేష్, లక్ష్మీనారాయణ ధనలక్ష్మి, దార లక్ష్మి, అక్తర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

**కొత్తగూడెం టౌన్, మే 5 - ప్రభాతవార్త:**

ఆల్ బ్రాహ్మిణ్ అఫీయల్స్ అండ్ ప్రొఫెషినల్స్ అసోసియేసన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ ఉచిత సామూహిక ఉపనయనములు, వివాహ పరిచయ వేదిక శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి దీవెనలతో కొత్తగూడెం బ్రాహ్మణ సహకారంతో భద్రాచలం శ్రీ సీతారామచంద్రుల పవిత్ర పుణ్యక్షేత్ర సన్నిధిలో అంబసత్రంలో ఘనంగా నిర్వహించారు. 500 మంది అతిథులు 20 మంది ఉపనయన వధువులు పాల్గొని ఈ కార్యక్రమంలో



ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, అధ్యక్షులు సుశీల్‌కుమార్, కార్యదర్శి సుధాకర్, ఫణిరాజు, కరివేన సీతారామయ్య, కృష్ణార్జున్‌రావు, హనుమాన్, మోహన్‌శర్మ, సుంకర రామచంద్రరావు, కోట వెంకట్, రాఘవరావు, రాజారావు, కృష్ణమూర్తి, శశికాంత్ శర్మ, సాంబశివరావు, దుర్గాప్రసాద్, కాకరాల పాల్గొన్నారు. వివాహ పరిచయ వేదికకు 50 మంది హాజరయ్యారు. దీనిలో గోపాలరావు, బీఎస్ఎన్ఎల్ రామచంద్రారావు, హరిరామప్రసాద్, ఏబీ6 శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## చెక్‌బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా ప్రదాన కార్యదర్శి పాటిల్ వసంత్**

**కొత్తగూడెం లీగల్, మే 5 - ప్రభాతవార్త:**

బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, ఇతరులు వేసిన చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ వచ్చే నెల 9 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కొత్తగూడెం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈనెల 5 నుండి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహిస్తామన్నారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతు ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కానీ కేసులలో ఉన్న ఏ ఒక్క వ్యక్తి గానీ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించి మేము కేసు రాజీ పరుచుకుంటామని తెలిపితే న్యాయ సేవా అధికార సంస్థ వారు అందుకు సంబంధించిన కేసు వివరాలు తెలుసుకొంటారన్నారు. వారి కేసు ఏ కోర్టులో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులలో ఉన్న ఇరవర్గాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి పిలిపించి ఇరువర్గాల సమక్షంలో గానీ వారి న్యాయవాదుల సమక్షంలో గానీ లేదా మధ్యవర్తిత్వం నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపంలో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. పై ప్రత్యేక లోక్ అదాలతులలో ఎవరైనా కక్షిదారులు డబ్బులు పూర్తిగా చెల్లించాటానికి సిద్ధంగా లేకపోయినట్లయితే కేసు వేసిన వ్యక్తిని ఒప్పించి కొన్ని వాయిదాలలో చెక్ అమోంట్ చెల్లించేలా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మధ్యవర్తులు కృషి చేస్తారన్నారు. కావున చెక్కు బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ లన్ని పైన సూచించిన తేదీలలో సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయి

**-జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ**

**కొత్తగూడెం టౌన్, మే 5 - ప్రభాతవార్త:**



క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయని కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో రెడ్డి భాస్కర్ ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్తగూడెం క్రికెట్ చాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా లక్కినేని సత్యనారాయణ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్యహపరిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలిచినా వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించలని, ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మొదటి మ్యాచ్ న్యూ స్టార్స్ వర్సెస్ స్టార్ లెవెన్ మధ్య జరగగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న స్టార్ లెవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 213 రన్స్ చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన న్యూ స్టార్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 108 రన్స్ చేయాగ స్టార్ లెవెన్ జట్టు 105 రన్స్ తేడాతో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, శ్రీనివాస్, రమేష్, క్రాంతి, గొల్లపల్లి అశోక్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవర్గాలను పోరాటాలవైపు నడిపిన సూర్యనారాయణ

- సీపీఐ విస్తరణలో విఎస్ దిట్ట
- అమరనేతల త్యాగాలను సేవలను మర్చిపోవద్దు
- తుదిశ్వాసవరకు ప్రజల కోసం పనిచేసిన నేతలే నేటితరానికి ఆదర్శం
- వెంపటి సూర్యనారాయణ సంస్మరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ టౌన్, మే 5 – ప్రభాతవార్త:**

పేదవర్గాలను పోరాటాలవైపు నడిపిన పోరాట యోధుడు వెంపటి సూర్యనారాయణ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు వెంపటి సూర్యనారాయణ సంస్మరణ సభ సోమవారం స్థానిక తనూజా బాంకెట్ హాల్‌లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లా లో పార్టీ విస్తరణకు సూర్యనారాయణ విశేష కృషి చేశారని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని నిమర వేసుకున్నారు. తుదిశ్వాస వరకు ప్రజలకోసం పనిచేసిన నేతలే త్యాగాలను, సేవలను నేటి తరం మర్చిపోకుండా ఆదర్శంగా తీసుకొని పేద ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. స్వార్థప్రయోజనాల కోసం జెండాలు, ఎజెండాలు మారుస్తూ రాజకీయాలను మలినం చేస్తున్న ప్రస్తుత తరుణంలో అందుకు భిన్నంగా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాకా ఒకే జెండాతో మమేకమైన నికార్సయిన కమ్యూనిస్టు, అలుపెరగని పోరాట యోధుడి సూర్యనారాయణ అని అన్నారు. సూర్యనారాయణ మృతి కుటుంబానికే కాక కమ్యూనిస్టు పార్టీకి కూడా తీరనిలోటు అని, వెంపటి సూర్యనారాయణ ఆశయాలు సాధించిన నాడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని, సూర్యనారాయణ ఆశించిన విధంగా కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపితం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మోలానా, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు సింగ్ నరసింహారావు, ఎర్రబాబు, పోటీ కళావతి, పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, డీ సుధాకర్, వీ పద్మజ, రత్నకుమారి, కొండలరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో సత్తాచాటిన త్రివేణి విద్యార్థులు

- అభినందించిన ఎమ్మెల్యే, కలెక్టర్‌లు

**లక్ష్మీదేవిపల్లి, మే 5 – ప్రభాతవార్త:**

2025 పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను కొత్తగూడెం ఎమ్.ఎల్.ఎ కూనంనేని సాంబశివ రావు, కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సోమవారం కృషివిజ్ఞాన కేంద్రం నిర్వహించిన "రైతులవద్దకు శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో అభినందించినారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషిఫలితంగా ఈ ఫలితాలు సాధించినట్లు త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత గొల్లపూడి జగదీష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్ తెలిపారు.ఎమ్.ఎల్.ఎ కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ... క్రమశిక్షణతో కూడిన చదువుల వలన ఇలాంటి విజయాలు సాద్యమవుతాయి దీనికి త్రివేణి పాఠశాల కృషిఫలితమే అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు మరిఎన్నో సాధించాలని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ... విజయాలు వచ్చినప్పుడు పొంగిపోకుండా విజయాన్ని నిరంతర ప్రవాహంవలె కొనసాగిస్తూ విజయాలు సాధించాలని తెలిపారు. భద్రాది కొత్తగూడెంలో త్రివేణి పాఠశాలకు సంభందించిన ఎస్.ఎస్.సి. పరీక్షకు హాజరైన విద్యార్థులకు



600 గాను 593 మార్కులు ఆర్. రిషిక్రశ్రీ, 586 మార్కులు వై. హనూజ, బి. మనస్వి, 583 మార్కులు పి.సాత్విక, 581 మార్కులు ఎస్.దీపాహస్మిత, భద్రాది కొత్తగూడెంలో త్రివేణి విద్యార్థులు 590 దాటిన విద్యార్థులు 1, 580 దాటిన విద్యార్థులు 5గురు, 570 దాటిన విద్యార్థులు 16 మంది, 560 దాటిన విద్యార్థులు 28 మంది, 500 దాటిన విద్యార్థులు 174 మంది విద్యార్థులు సాదించారని జి.పి.ఎ అయిన మార్కులలోనైన త్రివేణి విద్యార్థులే మందంజలో ఉంటారని గొల్లపూడి జగదీష్ తెలిపారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులపట్ల త్రివేణి డైరెక్టర్ డా గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వై.వి.సురేష్, శ్రీనివాస్ సింగ్ అభినందనలు తెలియజేసారు.

# జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్‌గా సాబీర్ పాషా ఎన్నిక...

-అభినందించిన జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, క్రీడాసంఘాల బాధ్యులు

**కొత్తగూడెం, మే 5 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్వర్యంలో కొత్తగూడెంలోని హోటల్ లేపాక్షిలో జరిగిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ ప్రతిపాదన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ జీ. యుగంధర్‌రెడ్డి ప్రతిపాదించగా అన్ని క్రీడాసంఘాలు ఏకగ్రీవం ఆమోదించటం జరిగింది. ఈ సందర్బముగా ఎస్.కె.సాబీర్ పాషా మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగుడెం జిల్లాలో మంచి ప్రతిభావంతులైన క్రిడాకారులు ఉన్నారని, జిల్లాలో ఒక్క పెద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించుకోవాలని దానికి షుమారు 46 ఎకరాలు స్తలం అవసరము వుంటుందని, తద్వారా అన్నిక్రిడలకు కోచ్‌లు ,క్రీడాపరికరాలూ సాధనకు తనవంతు కృషి ఎప్పటికి ఉంటుందని తెలిపారు. ఈ సందర్బములో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ జీ.యుగంధరెడ్డి, చైర్మన్ కె.మహిధర్, వైస్ ప్రెశిడెంట్ వై.వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పి. కాశి హుస్సన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి




బరిగెల భూపేష్ కుమార్, మట్టపర్తి రమేశ్, జిల్లా రెజ్లింగ్ గౌరవ అద్యక్షులు నాగ సీతారాములు, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి డి.మల్లికార్జున, సినియర్ అథ్లెట్ ఎండీ.బాబ్జి, చీఫ్ కోచ్ పి. నగేందర్, జిల్లా తైక్వాండోయ్ కార్యదర్శి ఈ. మొగిలి, జిల్లా కరాటే సెక్రటరి ఇంద్రాల శ్రీదర్, జిల్లా కేంద్రం షూటింగ్ సెక్రటరి ఎండీ. అబ్దుల్ నబీ, బాస్కెట్బాల్ కోచ్ బాబు, జిల్లా టేబుల్ టెన్నిస్ జాయంట్ సెక్రటరి రియాజ్, జిల్లా జూడో అధ్యక్షుడు ఐ.అదినారాయణ, జిల్లా వూషూ సెక్రటరి రఘు, జాయంట్ సెక్రటరి రమేశ్ జిల్లా సాఫ్ట్బాల్ జాయంట్ సెక్రటరి ఎం.జస్వంత్, బాక్సింగ్ కోచ్‌లు సత్తిబాబు తదితరులు అభినందించారు.




# నిరుద్యోగులను కూడా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: దుర్గాప్రసాద్



**పాల్వంచ టౌన్, మే 5 – ప్రభాతవార్త:**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమల్లోకి తెచ్చి తద్వారా ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ను మోసం చేసింది బీ ఆర్ ఎస్ వి పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జూపల్లి దుర్గాప్రసాద్ విమర్శించారు.. సోమవారం ఆయన ఒక ప్రకటనలో... నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం కోరింది అప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించక శతమాతమవుతున్న నిరుద్యోగ యువత దీంతో పెద్ద ఎత్తున యువత దరఖాస్తు చేసుకునే క్రమంలో దరఖాస్తుల ప్రక్రియలో సాంకేతి సమస్యలు తలెత్తాయి. సర్వర్ లోపాలు, సాంకేతిక ఇబ్బందులతో దరఖాస్తుల ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు కాశారు. కొన్నిసార్లు దరఖాస్తు చివరి దశకు వెళ్లిన తర్వాత సర్వర్ లోపాలతో మళ్లీ మొదటికి వస్తున్న దాఖలాలు ఉన్నాయి. దీంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడ్డారు. దరఖాస్తు సబ్మిట్ చేసిన తర్వాత అప్లికేషన్ ఫారం డౌన్‌లోడ్ కావడం లేదని చెబుతున్నారు. తిరిగి మళ్లీ దరఖాస్తు చేస్తే అల్రెడీ అప్లై చేసినట్లు వస్తుందని దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత కష్టపడి అప్లై చేసినప్పటికీ పథకం అందని ద్రాక్షాల అవుతుందని యువత భావిస్తున్నారని పథకం ప్రారంభించేటప్పుడు ప్రభుత్వం స్పష్టంగా అర్హతలను వెల్లడించకుండా ఇప్పుడు సివిల్ స్కోర్ ఉంటేనే లోన్స్ ఇస్తామని అనడం సమన్యాసం కాదని సివిల్ స్కోర్ ఉంటే ఏ బ్యాంక్ అయినా లోన్ ఇస్తుందని అన్నారు తక్షణమే ప్రభుత్వం నిరుద్యోగ యువత ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పనిచేయాలని యువతను మోసం చేయొద్దని అన్నారు.

# పెద్దమ్మతల్లి దేవాలయ చైర్మన్, ధర్మకర్త, మరియు జిల్లా ఆర్‌టీఏ మెంబర్‌లకు సన్మానం

**పాల్వంచ టౌన్, మే 5 – ప్రభాతవార్త:**



మున్నూరు కాపు కులస్తులైన బాలినేని నాగేశ్వరరావు పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ గా, దుగ్గిరాల సుధాకర్ ధర్మకర్తగా, బాదర్ల జోషి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్‌టీఏ మెంబర్ గా నియమితులైన సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలక పదవులు అయినటువంటి పెద్దమ్మ తల్లి దేవాలయ చైర్మన్, మరియు జిల్లా ఆర్‌టీఏ మెంబర్ పదవులు మున్నూరు కాపు కులస్తులకు దక్కడం అభినందనీయమని, భవిష్యత్తులో వివిధ రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి మున్నూరు కాపులు చురుగ్గా ఆయా పార్టీలో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ పదవులు పొందాలని అన్నారు. అలాగే పెద్దమ్మ తల్లి దేవాలయ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్త దుగ్గిరాల సుధాకర్, జిల్లా ఆర్‌టీఏ మెంబర్ బాదర్ల జోషి వీరందరూ వారి పదవీకాలంలో ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం నాయకులు కాంపెల్లి కనకేష్ పటేల్, చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, పూసల విశ్వనాథం, గోవాడ రవి, పత్తిపాటి శ్రీనివాసరావు, సమ్మెట అప్పారావు, పూసల కొండలరావు, కొత్తచెరువు హర్షవర్ధన్, మేడిశెట్టి సాంబశివరావు, తోట లోహిత్ సాయి, అడపా శ్రీనివాసరావు, ఆది రాజేష్, తోట అనిల్, దుగ్గిరాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నేత్రాల పర్యవేక్షణలో మధిర పట్టణం

## - సీసీ కెమెరాల పర్యవేక్షణ సిస్టం ప్రారంభించిన ట్రైనీ ఐపీఎస్



మధిర మే 5 ప్రభాతవార్త :

నేరాల నియంత్రణ శాంతి భద్రతల పర్యవేక్షణ లో కీలకంగా మారిన సీసీ కెమెరాల పర్యవేక్షణ సిస్టం ను సోమవారం పట్టణ ఎస్ హెచ్ ఓ ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి మధిర సీఐ డీ మధుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మధిర పట్టణ పరిధిలో అంతర్రాష్ట్ర సరిహద్దుగా కలిగిన ప్రాంతాల నుండి రాకపోకలు కొనసాగుతున్న క్రమంలో నేరాల నియంత్రణ శాంతిభద్రతల పర్యవేక్షణ, ప్రమాదాలు ట్రాఫిక్ నియంత్రణ ఇలాంటి అంశాలను నిత్యం పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి అన్నారు. గతంలో ఏర్పాటుచేసిన కెమెరాలతో పాటు పాటు మున్సిపాలిటీ సహకారంతో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ప్రత్యేక చొరవతో రూ.4.50 లక్షల వ్యయంతో కొత్త టెక్నాలజీ ఏఎన్పిఆర్ కలిగిన మరో 40 కెమెరాలను పట్టణ పరిధిలోని అన్ని ప్రధాన కూడళ్ళు వీధుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాళ్ల కార్యకలాపాలతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రతి ఒక్కరు మొబైల్ వాడకంలో జాగ్రత్త వహించాలని, అనవసరమైన ఓటీపీలు, లింకులను ఓపెన్ చేయరాదని సూచించారు. పోలీసు వ్యవస్థ ప్రజల రక్షణతో పాటు సైబర్ నేరాల నియంత్రణకు, మహిళల రక్షణకు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసిందని, ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం అందించి తమకు తాను రక్షణ పొందడంతో పాటు సమాజహితం కోసం బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సీఐ డి. మధు, ఎస్సై చంద్రశేఖర రావు, అదనపు ట్రైని ఎస్ఐ నవిత సాయిని ఏఎస్ఐలు లచ్చు, రవీందర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రైతు ముంగిట శాస్త్రవేత్తలు

## - వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్. విజయ చంద్ర

బోనకల్, ప్రభాతవార్త :



మండలం గల రాయన్నపేట కలకోట క్లస్టర్రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర వారి ఆధ్వర్యంలో " ..రైతు ముంగిట శాస్త్రవేత్తలు " అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు యస్. విజయం చంద్ర .. మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తగ్గింపుకోవడం వలన సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు, రసాయనాలు తగ్గించుకోవడం వలన నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవచ్చు, పంట మార్పిడి చేయండి తద్వారా పంటలకి వచ్చే చీడపీడల తగ్గించుకోవచ్చు, రైతులు పంట మొదలు పెట్టిన దగ్గర నుంచి పంట కోసే వరకు ఉన్న రసీదులను భద్రపరచుకోవాలి, అంతర్ పంటలకు వాడడం వలన కలిగే ఉపయోగాలు( పత్తిలో కంది, మిర్చిలో బంతి), వరి పంట అయిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్నుకోవడం వలన ఉపయోగాలు గురించి రైతులకు వివరించారు. మధిర పరిశోధన స్థానం శాస్త్రవేత భరత్ మాట్లాడుతూ వానకాలం లో వారి తరువాత యాసంగిలో మినుములు పెసర బొబ్బర్లు వంటి పంటలు వేసినట్లయితే భూమిలో సేంద్రియ పదార్థం పెరిగి నేల ఆరోగ్యము బాగావుతుందని అలాగే పంటలలో నీటి వినియగం బాగా ఉంటుందని తెలిపారు. కీటక శాస్త్ర వేత్త. నాగ స్వాతి మాట్లాడుతూ వరి, ప్రత్తి, మిర్చి మరియు మొక్క జొన్న పంటలలో చీడ పీడలా యాజమాన్యము గురించి వివరించారు. రైతు అవసరం అయినా మేరకే పురుగు మందులు వాడాలని విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. అనంతరం అన్ని రైతు వేదికలో ..ఫార్మ్ రిజిస్ట్రీ రైతు నమోదు కార్యక్రమ0 నిర్వహించటం జరిగింది కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు అని చెప్పారు ఎ . డి.ఎ యస్ విజయ చంద్ర తెలిపి ఆ రైతు వేదికలో రైతు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ మధిరకర్నాటి రామకోటేశ్వరరావు , వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా రసాయనాల వాడకాన్ని తగ్గించాలి

## - అంతర పంటలు సాగుతో మేలు

## - వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు



మధిర మే 5 ప్రభాతవార్త :

రైతులు పంటల సాగు లో మెలకువలను పాటించడం ద్వారా అధిక దిగుబడితో పాటు భూమికి ఆరోగ్యాన్ని పంటలు దిగుబడిని పెంచుకోవచ్చునని మధిరవ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రుక్మిణి దేవి వివరించారు. రైతు ముంగుటకు శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా సోమవారం మధిర మండల పరిధిలోని ఖమ్మంపాడు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రుక్మిణి దేవి మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తగ్గింపుకోవడం వలన సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు, రసాయనాలు తగ్గించుకోవడం వలన నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవచ్చునన్నారు. పంట మార్పిడి చేయడం తద్వారా పంటలకి వచ్చే చీడపీడల తగ్గించుకోవచ్చునన్నారు. రైతులు పంట మొదలు పెట్టిన దగ్గర నుంచి పంట కోసే వరకు ఉన్న రసీదులను భద్రపరుచుకోవాలన్నారు. అంతర్ పంటలకు వాడడం వలన కలిగే ఉపయోగాలు( పత్తిలో కంది, మిర్చిలో బంతి), వరి పంట అయిన తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్ను కోవడం వలన ఉపయోగాలు, మన వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి వరి, పెసర , మినుము వంగడాలు గురించి వివరించారు. ఏ ఓ సాయి దీక్షిత్ మాట్లాడుతూ పచ్చిరొట్టలు వేసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు, వేసవిలో దుక్కి దున్నుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. అంతేకాకుండా వచ్చే వానాకాలంలో విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించడం, పత్తి విత్తనాలు మొదటి వర్షానికి కాకుండా నేల పూర్తిగా తడిచి మొలకెత్తి తేమ ఉన్నప్పుడు మాత్రమే పత్తి విత్తనాలు విత్తుకోవాలని, కల్తీ విత్తనాలు రాకుండా ఉండడానికి లూజ్ గా అమ్మే విత్తనాలు కాకుండా ప్యాకెట్ సీడ్ మాత్రమే వినియోగించాలన్నారు. అంతేకాకుండా మండల పరిధిలోని అన్ని రైతు వేదికలో ఫార్మ్ రిజిస్ట్రీ (రైతు నమోదు కార్యక్రమం) మొదలుపెట్టడం జరిగిందని రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు . ఈ సమావేశంలో తినివీ సుష్మ ఖమ్మంపాడు రైతులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో భద్రత నియమాలు పాటించడం తప్పనిసరి

## - విద్యుత్ శాఖ భద్రతా వారోత్సవాలలో డిఈ బండి శ్రీనివాస్




మధిర మే 5 ప్రభాతవార్త :

విద్యుత్ శాఖ ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా తప్పనిసరిగా నిర్దేశిత భద్రత రక్షణ నిబంధన నియమాలను పాటించాలని ఎన్పీడీసీఎల్ వైరా డివిజన్ డి ఈ బండి శ్రీనివాస్ కోరారు. సోమవారం నదర సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ భద్రత వారోత్సవాలు స్థానిక పివిఆర్ ఏసీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. టీజీ ఎన్పిడిసీఎల్ కంపెనీ ఆదేశాల మేరకుమధిర సబ్ డివిజన్ ఏడిఈ యం. అనురాధ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఈ మాట్లాడుతూ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. విద్యుత్ సరఫరా లో లోపాలు తలెత్తినప్పుడు, నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేటప్పుడు, ఇతర విద్యుత్తు మరమ్మతులు నిర్వర్తిస్తున్నప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది శాఖ పరంగా సూచించిన అన్ని భద్రత ఉపకరణాలు కచ్చితంగా ఉపయోగించి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించవలసిందిగా కోరారు. అదేవిధంగా వినియోగదారులు విద్యుత్ వాడకంలో ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు పాటించే విధంగా సూచనలు చేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణం, మధిర రూరల్, మాటూరు, ఎర్రుపాలెం సెక్షన్ల ఏఈలు ఎస్. అనిల్ కుమార్, ఎస్. మైథిలి, వి. గణేష్, జి. అనూష లు పాల్గొని సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు

# అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ బంగ్లాదేశ్ వాసులను తరిమికొట్టాలి

## - బిజెపి ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రాలు

మధిర మే 5 ప్రభాతవార్త :

దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ బంగ్లాదేశ్ జాతీయులను దేశం నుంచి బహిష్కరించాలని మధిర మండల, పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మధిర తహసిల్దార్, ట్రైనీ ఐపీఎస్ ఎస్హెచ్ఓ రిత్విక్ సాయి, మధిర సిఐ డి మధు లకు సోమవారం మెమోరాండం లను అందజేశారు.దేశాన్ని అస్థిరపరిచే శక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తతో ఉండాలని అనుమానిత వ్యక్తుల పట్ల నిఘా ఏర్పాటు చేసి చట్టాన్ని కాపాడవలసిందిగా కోరారు.పార్టీ ఆదేశాల మేరకు మధిర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మధిర టౌన్, మండల అధ్యక్షులు శివరాజ్ సుమంత్, గడ్డం శ్రీహరి చౌదరి బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లాకార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, కాజా మియా, నాగేంద్రబాబు రామకృష్ణ, కరుణ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం


మధిర మే 5 ప్రభాతవార్త :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో నిర్వహించిన గ్రామ శాఖ మహాసభలో ఆయనతోపాటు రాష్ట్ర పార్టీ బాధ్యతలు జమ్ముల జితేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



# చిరు వ్యాపారస్థులే టార్గెట్ వడ్డీ వ్యాపారస్థుల ఇష్టారాజ్యం...!

**అధిక వడ్డీలతో సామాన్యుల నడ్డి విరుస్తున్న అక్రమార్కులు...!**
**అమాయకులే లక్ష్యంగా దోచుకుంటున్న ఫైనల్స్ వ్యాపారులు...!**
**వ్యాపార దుకాణాల్లో సిసి ఫుటేజ్ పరిశీలిస్తే ఫైనాన్స్ బాగోతం బయట...!**
**పట్టించుకోని సంబంధిత అధికారులు...!**






**వైరారూరల్,మే05,ప్రభాతవార్త:** వైరా మండలంలో సామాన్య అవసరాలు వారికి అవకాశాలుగా మారుతుంది. వైరా మండలంలో వడ్డీదందా, ప్రైవేటు చిట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతున్నాయి. అత్యవసరాల కోసం తీసుకున్న అప్పు మొత్తానికి శక్తికి మించి వడ్డీ కడుతూ భౌతికంగా, మానసికంగా, ఆర్థికంగా కుంగిపోతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. గిరిగిరి, వీక్లీ ఫైనాన్స్, డైలీ ఫైనాన్స్, నెలవారి వడ్డీలు ఇలా పేరు ఏదైనా సామాన్యుడి నడ్డివిరిచే వడ్డీలతో సామాన్య కుటుంబాలకు నరకం చూపించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ దందాలకు అనధికార చిట్టిపాటలు సైతం తోడవుతున్నాయి. ఆయా దందాల్లో కోట్లల్లో ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నా అధికారికంగా ఎవ్వరూ అడిగేవారు లేరనే ధైరనయంతో దందా రాయుళ్ళు ఇష్టానుసారంగా వడ్డీలను వసూలు చేస్తున్నారు.

### అనుమతులు ఉండవు...!

వడ్డీ వ్యాపారం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు విధించింది. వడ్డీ తీసుకునే వారిపై అధిక భారం పడకుండా ఇబ్బందులు కలగకుండా చట్టాలను రూపొందించింది. మనీ లెండింగ్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వ అనుమతి తీసుకుంటేనే వడ్డీ వ్యాపారం చేయాలి. తహశీలానదర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. వ్యాపారం చేయాలనుకునే వారు నిర్ణీత చలానా చెల్లించి అనుమతులు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. వడ్డీ ఏడాదికి 14% తీసుకోవాలి. ఎన్ని నెలలు వడ్డీ ఇస్తారో దాని ప్రకారం విభజించుకోవాలి. ఏటా లెక్కలు రెవెన్యూ అధికారులు పరిశీలించాలి. దీనికి తోడు ఈ వ్యాపారానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. కొందరు వ్యాపారులు అనుమతులు తీసుకోవడం లేదు. ఇష్టారీతిన దందా కొనసాగిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.

### బంగారు ఆభరణాలు ద్విచక్ర వాహనాలు తాకట్టులో...!!

వడ్డీ వ్యాపారుల్లో బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనాలు కుదవ పెట్టుకొని ఇచ్చేవారే అత్యధికంగా ఉన్నారు. తమ వద్దకు వచ్చే చిరు వ్యాపారులు, రైతులకు అధిక వడ్డీకి డబ్బులు ఇస్తున్నారు. 25 నుంచి 30 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. ఏడాదికి కాకుండా ఆరు నెలల్లోనే ఈ వడ్డీ తీసుకుంటున్నారు. వైరా మండలంలోని సుమారు 500 మంది వరకు దళారులు ఎలాంటి అనుమతులు లేకుండా చిరు వ్యాపారులకు, రైతులకు అప్పు ఇస్తూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.

### రోజువారి వసూళ్లు...!

సాయంత్రం సమయంలో కూరగాయల మార్కెట్లు, టీకొట్టులు, చిరు వ్యాపారులు, పాన్‌షాపులు, ఆటో డ్రైవర్ల నుంచి వడ్డీ వసూలు చేస్తుంటారు. వారి వద్ద ఉన్న సిసి ఫుటేజ్ పరిశీలిస్తే రోజువారిగా వసూలు చేసే వారు రూ.10వేల అప్పు కోసం ముందుగానే వెయ్యి వడ్డీ క్రింద తీసుకొని రూ.9వేలు ఇస్తారు. అప్పుదారుడు రోజుకు రూ.100ల చొప్పున 100 రోజుల పాటు చెల్లిస్తే రూ.10వేల అప్పు తీరుతుంది. అంటే 100రోజులకు వెయ్యి రూపాయల వడ్డీ అన్నమాట. అధికారులు దృష్టి సారించి అధిక వడ్డీల నుంచి ప్రజలను కాపాడాల్సి అవసరం ఉంది.

# ప్రతీ ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన**





**కొత్తగూడెం, మే 5 - ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

- జూలూరుపాడు మండలం కాకర్ల రెవెన్యూ గ్రామంలో నివాసం ఉంటున్న వంగవీటి ప్రేమ కన్యాకుమారి సర్వేనెంబర్ 115/ఓ 1 లో ఎకరం ఆరుకుంటల భూమికి డిజిటల్ పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉన్నానని, సదరు భూమిపై అన్ని హక్కులు ఉన్నప్పటికీ పూణెం సూరయ్య అనే వ్యక్తి తన అనుచరులతో మా భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించగా 2021 అవసరంలో పోలీసుల రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించగా భద్రాచలం మొబైల్ కోర్టు, హైకోర్టు వారు తమకు అనుకూలంగా తీర్పులు జారీ చేసినప్పటికీ సదరు వ్యక్తి తన అనుచరులతో వ్యవసాయ పనులు చేస్తున్న మనుమడు చెక్కిలాల సందీప్, కూలీలను కర్రలతో కొట్టి దౌర్జన్యంగా బయటకు వెళ్లగొట్టారని, సదరు వ్యక్తిపై చట్టపర్తి చర్యలు తీసుకొని న్యాయం చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవో మధుకు ఎండార్స్ చేశారు.
- సుజాతనగర్ మండలం సర్వారం కోయగూడెంలో నివాసం ఉంటున్న జరుపుల లక్ష్మణ్‌కు లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల 2006వ సంవత్సరంలో ప్రభుత్వం వారు దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్ట్ కొరకు పెద్ద సైజు కాలువ తన పొలం గుండా త్రవ్వారని దానికి దాదాపు నాలుగు ఎకరాల భూమి కోల్పోయానని, కానీ కాలువలో నీళ్ల రానందున కాలువ పూడ్చాలంటే పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు, మట్టి అవసరం ఉన్నందున ప్రభుత్వం వారు నా భూమిలో ఉన్న కాలువను పూడ్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం సుజాతనగర్ తాసిల్దార్‌కు ఎండార్స్ చేయడం జరిగింది.
- ఇల్లందు మండలం పూబెల్లి గ్రామంలో నివాసం ఉంటున్న రైతులు తాము వ్యవసాయం వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా వ్యవసాయ భూముల్లో బోర్ వేసుకున్నాం కానీ విద్యుత్ సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని, కావున ఆర్థికంగా వెనకబడినటువంటి గిరిజనులు వ్యవసాయం చేయుటకు ఉచిత విద్యుత్ మంజూరు చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ ఈ ఈ కి ఎండార్స్ చేయడం జరిగింది.
- పాత పాల్వంచ శ్రీనివాసపురం కాలనీలో నివాసం ఉంటున్న ఎండి షాకిర బేగం తాను ఒంటరి మహిళలని ఎటువంటి ఆధారం లేని తాను ప్రభుత్వం వారు నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నానని, తనకి అన్ని అర్హతలు ఉన్నాయని కావున మైనార్టీ శాఖ ద్వారా రాజీవ్ యువ వికాసం రుణం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేయడం జరిగింది.
- పినపాక మండలం ఎల్లాపురం గ్రామం లో నివాసం ఉంటున్న చర్ప చిన్నలక్ష్మి తమకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాగలిగిన 4 ఎకరాల 20 సెంట్లు భూమి ఉన్నదని, భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఇట్టి భూమి పై తెలంగాణ ప్రభుత్వం వారు ఇస్తున్న రైతుబంధు, రైతు రుణమాఫీ తమకు ఇప్పటివరకు మంజూరు అవలేదని కావున తమకు రైతుబంధు, రైతు రుణమాఫీ మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేయడం జరిగింది.
- భద్రాచలం, సుభాష్ నగర్ లో నివాసం ఉంటున్న గండేపల్లి రామకృష్ణ గత 20 సంవత్సరాల నుండి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నామని, వికలాంగుడు అయిన తను ఇటువంటి పని చేయలేకపోతున్నాను అని కావున తనకు దివ్యాంగుల కోటాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పిడి హౌసింగ్ కు ఎండార్స్ చేశారు.



# కార్మికుల సమస్యల పరిష్కారంపై అహర్నిశం పాటుపడే యూనియన్ టీఎస్ఈఈయూ

**-యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరి శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్**

**-యూనియన్ జిల్లా, డివిజన్‌ల నూతన కమిటీలు ఎన్నిక**

భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి:



విద్యుత్ సంస్థలో కార్మికుల సమస్యలకే అహర్నిశం పోరాడే యూనియన్ ఐఎన్టియుసి అనుబంధ సంస్థ అయినటువంటి తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అని యూనియన్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధం, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌నీలం ఐలేష్,ఎన్పీడీసీఎల్ అధ్యక్ష కార్యదర్శులు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూతరే గంగాధర్‌లు ఉద్ఘటించారు. సోమవారం పాల్వంచలోని ఓ హోటల్‌లో జరిగిన ఆ యూనియన్ జిల్లా సర్వసభ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ముందుగా భద్రాచలం డివిజన్ ఆఫీస్ ముందు కొత్త జెండా దిమ్మ పతాక ఆవిష్కరణ, సారపాక సబ్ స్టేషన్, మొరంపల్లి బంజర సబ్స్టేషన్, సెక్షన్ ఆఫీసుల ముందు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్టేట్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో కార్మికుల పక్షాన ఐఎన్‌టియుసి సంజీవరెడ్డి నాయకత్వంలో 327 యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని భవిష్యత్తులో కూడా చేస్తుందని, ఎన్నో విజయాలు సాధించిందని గుర్తు చేశారు. విద్యుత్ సంస్థలో 26,000 మంది కార్మికులు రెగ్యులరైజ్ అవటం లో 327 యూనియన్ కీలక భూమిక పోషించిందని, కార్మికులందరికీ కోటి రూపాయలు ఇన్సూరెన్స్ బ్యాంకు ద్వారా కల్పించిందని, గత వేజ్ రివిజన్లో ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి సింగిల్ మాస్టర్ స్కేల్ ఇప్పించడం ద్వారా కార్మికులకు ఎంతో ఆర్థిక అభివృద్ధి జరిగిందని మరి కింద స్థాయిలో ఉన్నటువంటి జేఎల్ఎం పోస్టులను భర్తీ చేయాలని, ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ కల్పించాలని, మరియు 2011 బ్యాచ్ ఏరియర్స్ ఇప్పించాలని, బిల్ కలెక్టర్ స్పాట్ బిల్లర్స్, ఎస్పీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అన్మాండ్ కార్మికుల వేతనాలు పెంచాలని, దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్నటువంటి 2004 సంవత్సరం నుండి పాత పెన్షన్ స్కీం ప్రారంభించాలని యాజమాన్యం కార్మికుల సమస్యలను గుర్తించి సహకరించాలని లేనిపక్షంలో కార్మికుల శ్రేయస్సుకై హక్కులకై 327 యూనియన్ పోరాటంలో ఎప్పుడు ముందుంటుంది తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, రాజేష్, భద్రాచలం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సర్వేశ్వరావు, ఆదినారాయణ డివిజనల్ ట్రెజరర్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ త్రినాథ్ రెడ్డిలను అభినందించారు.



### -యూనియన్ జిల్లా, డివిజన్, మండల నూతన కమిటీలు ఎన్నిక

జిల్లా సర్వసభ్య సమావేశంలో జరిగిన ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా రామకృష్ణ, రాజేష్ ఎన్నికయ్యారు. పాల్వంచ డివిజన్ బాధ్యులుగా నరసింహారావు, కిరణ్, భద్రాచలం డివిజన్ బాధ్యులుగా సర్వేశ్వరరావు, అహ్మద్, కొత్తగూడెం డివిజన్ బాధ్యులుగా పూర్ణచంద్రరావు, రమేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# రేపు దుమ్ముగూడెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈనెల 7వ తేదీన దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్ద నల్లబల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకుల పట్టాలు అందించుట, సింగవరం పంచాయతీ పరిధిలోని ఎన్.లక్ష్మీపురం వద్ద లోలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన, సీతారాంపురం గ్రామం వద్ద కే.దంతనం గ్రామపంచాయతీ నూతన భవన భవనాన్ని ప్రారంభించుట తదితర కార్యక్రమాలకు మంత్రి హాజరవుతున్నట్లు అధికార వర్గాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విజ్ఞానం రైతులకు అందించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-మార్కెట్ డిమాండ్ అనుగుణంగా సాగు చేస్తేనే రైతులకు మేలు
-వ్యవసాయ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం
-రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్



రఘునాథ పాలెం, మే 5 ప్రభాత వా ర్త

విజ్ఞానం రైతులకు అందించేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యాక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఆహార సంక్షోభం నుంచి బయటపడేందుకు మనం హరిత విప్లవం ప్రారంభించామని, నేడు మనం మనకు కావాల్సిన ఆహార ఉత్పత్తుల తయారీలో స్వావలంభన సాధించామని అన్నారు. నేడు రైతులకు దిగుబడి పెరిగినా లాభసాటి కావడం లేదని, రసాయనాల వాడకం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. దేశంలో ఉన్న విజ్ఞానం రైతుల దగ్గరకు తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. మన నేల రకం, స్వభావం అనుగుణంగా ఎరువులు, రసాయనాల అవసరం మేరకు మాత్రమే వాడాలని కలెక్టర్ తెలిపారు. మనం పంట వేసే ముందు ఎరువులు, రసాయనాలు ఎంత వేయాలో తెలుసుకొని అంతే వేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని అన్నారు. రైతులు పంటల మార్పిడి విధానం అమలు చేయాలని అన్నారు. చిన్న, సన్నకారు రైతులు కాకుండా 5 ఎకరాల, 10 ఎకరాలు ఉన్న రైతులు ముందుకు వచ్చి వారికున్న కొన్ని ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అన్నారు. ఒక రైతుకు మరో రైతును చూసి మాత్రమే నమ్మకం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల పంట పొలాలు ఉంటే నేడు వరి, పత్తి,మొక్కజొన్న 3 పంటలు 90 శాతానికి పైగా భూముల్లో రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న పప్పు దినుసులు, మిర్చి, కూరగాయలు, పండ్ల సాగు ఉండేదని అన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ అనుగుణంగా పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్బైడ్ రహిత మామిడి పండిస్తే డిమాండ్ ఉందని గమనించి రైతు ఆ దిశగా సాగు చేస్తే త్వరగా మంచి విలువతో అమ్ముకోవచ్చని నారు. రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రత్యేకంగా మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. దళారులు లేకుండా రైతులు నేరుగా ప్రజలకు అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు ఒకసారి చర్చించుకొని మంచి ప్రయత్నం చేయాలని, ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం మండలంలో నూతన సాగును ప్రోత్సహిస్తున్న రైతులను కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వైరా కేవీకే శాస్త్రవేత్తలు రవికుమార్, ఖమ్మం అర్బన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో అశోక్ కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మంచుకొండ సొసైటీ అధ్యక్షులు మందడపు సుధాకర్, ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రఘునాథపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రాఘురాం, డివిజన్ ఉద్యానవనాధికారి నగేష్, ప్రతిభ వేదవ్యాస్, శివ, వేంకటేష్, గ్రామ సెక్రెటరీ లాలయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు మొహిద్దీన్ కు ఆహ్వానం



ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 5, ప్రభాతవార్త :

ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు వారదినపత్రిక ఖమ్మం జిల్లా స్పెషల్ కరస్పాండెంట్ కవి రచయిత మొహిద్దీన్ కు ఆహ్వానం అందింది. ఈ నెల 10, 11 తేదీలలో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు శ్రీ శ్రీ కళావేదిక పట్టాభిషేక మహోత్సవానికి ఆహ్వానం అందించారు. ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సుల లో మొహిద్దీన్ పాల్గొననున్నారు. ఈ ఆహ్వానం పట్ల పుర ప్రముఖులు, పలువురు జర్నలిస్టులు కవులు, రచయితలు హర్షం వ్యక్తం చేశారు.

## హైకోర్టు న్యాయమూర్తి మరణానికి బార్ సంతాపం

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త :



తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శి అకాలమరణం న్యాయ రంగానికి తీరని లోటని, ఆమె జిల్లా న్యాయమూర్తిగా ఉన్న సమయంలో ఎనలేని సేవలందించి, న్యాయవ్యూహాలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తేవడంలో తనదైన ముద్ర వేశారని ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయమూర్తి మరణానికి ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, గద్దల్ దిలీప్ కుమార్, వివిధ న్యాయవాద సంఘాలు ఐఎల్, ఐలు, బిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్, ఐ ఏం ఏ తమ సంతాపాన్ని తెలియజేశారు.

# నగర అభివృద్ధిలో వార్డు ఆఫీసర్లు కీలకం

-వార్డు ఆఫీసర్లకే డివిజన్ బాధ్యతలు
-అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలి
-మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



ఖమ్మం కార్పొరేషన్ మే 5 ప్రభాత వార్త:

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య వార్డు ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వార్డు ఆఫీసర్ తనకు కేటాయించిన డివిజన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. కమిషనర్ కీలక సూచనలు చేశారు. ప్రతీ వార్డు ఆఫీసర్ తన డివిజన్‌కు పూర్తిగా బాధ్యత వహిస్తూ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా శానిటేషన్ ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టంగా తెలిపారు.

-కమిషనర్ ఇచ్చిన ముఖ్య సూచనలు:

1. శానిటేషన్ పర్యవేక్షణ:

ప్రతి రోజు ఉదయం 5 గంటలకు శానిటేషన్ వర్కర్లు విధులకు హాజరైన వివరాలను అటెండెన్స్ ఆధారంగా వార్డ్ ఆఫీసర్ ఉదయం ఐదు గంటలకి వెళ్లి పరిశీలించాలి. శానిటేషన్ వర్కర్లు తమకు కేటాయించిన ప్రాంతాల్లోనే పని చేస్తున్నారా లేదా అనేది చెక్ చేయాలి. వార్డులో ప్రతి రోజు ఎక్కడెక్కడ శానిటేషన్ జరుగుతోంది అనే వివరాలతో డివిజన్ శానిటేషన్ ప్లాన్ తయారు చేయాలి. శానిటేషన్ పనుల్లో పాల్గొనే జవాన్‌లు సక్రమంగా విధులకు హాజరవుతున్నారా లేదా, పనులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను పర్యవేక్షించాలి. వర్కర్లు, జవాన్‌లు తమ విధులను నిర్వర్తించకపోతే లేదా అధికారుల ఆదేశాలను పాటించకపోతే, వెంటనే కమిషనర్ దృష్టికి తీసుకురావాలి.

**శాఖల సమన్వయం**

రెవెన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, వాటర్ సప్లై, లైన్మెన్, ,పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులతో సంబంధిత సిబ్బందితో సమన్వయంగా పని చేయాలి. పంప్ ఆపరేటర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్, జవాన్‌లు వంటి కీలక సిబ్బందితో సకాలంలో కార్యాచరణ తీసుకోవాలి.

**కంప్లైంట్స్ పై స్పందన**

డివిజన్‌లో ఏ చిన్న సమస్య అయినా ముందుగా వార్డు ఆఫీసర్ దృష్టికి రావాలి. ఆయా సమస్యలను నిర్దిష్టంగా పరిశీలించి, పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.

**వార్డు ఆఫీసర్‌కి కమిషనర్ పా త్ర**

ప్రతీ వార్డు ఆఫీసర్ తన డివిజన్‌లో కమిషనర్ లాగా పనిచేయాలనే స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని కమిషనర్ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలు, అభ్యర్థనలు మొదట మీ దృష్టికి రావాలని, వాటిని తక్షణమే పరిష్కరించేలా మీ పాత్రను నిర్వర్తించాలన్నారుఈ మీటింగ్ ద్వారా నగర అభివృద్ధిలో వార్డు స్థాయిలో పని చేసే అధికారుల పాత్ర ఎంతో కీలకమని, సమన్వయం మరియు సమర్థవంతమైన పర్యవేక్షణ ద్వారా నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంగా ముందుకెళ్లాలని కమిషనర్ అన్నారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, మే 5, ప్రభాత వార్త :

ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలానికి చెందిన సిహెచ్. కార్తిక్ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, పాన్నేకల్ లో 202324 విద్యా సంవత్సరంలో సి.ఎస్.ఈ. బ్రాంచ్ లో చేరానని, అనివార్య కారణాలవల్ల చదువు ఆపివేసినప్పటికీ నా సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా నాలుగు సంవత్సరాల ఫీజు తీసుకురమ్మంటున్నారని, తన విద్యా సర్టిఫికెట్స్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుడిమళ్ళ గ్రామానికి చెందిన కే. శైలజ తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ మండలం ఎంపీడీవోకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం అర్బన్ రామన్నపేటకు చెందిన ఎస్.కే. నాగుల్ మీరా తనకు బ్యాడ్జి లైసెన్స్ హెవీ లైసెన్స్ ఉన్నాయని, ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం గ్రామస్తులు తమ గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పరి రక్షణ యాత్ర విజయవంతం

రఘునాధపాలెం మే 5 ప్రభాత వార్త




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమును అవహేళన చేస్తూ, జై సంవిధాన్ అవమానపరిచిన కేంద్ర ప్రభుత్వ మైన బిజెపి పార్టీ మొండి వైఖరిని నిరసిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు జై బాపు. జై భీమ్. జై సంవిధాన్. రాజ్యాంగ పరిరక్షణ యాత్ర రఘునాధపాలెం మండలం ఉదయ నగర్ కాలనీ, శివయ్య గూడెం, లచ్చిరాం తండా, దొనబండ గ్రామాలలో విజయవంతముగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రఘునాధపాలెం మండల అధ్యక్షులు వాంకుడోత్ దీపక్ నాయక్ , మండల కమిటీ సభ్యులు, ధరావత్ రామ్మూర్తి నాయక్ ,రెంటాల ప్రసాద్ , బాలాజీ నాయక్ , దేవ్ సింగ్ , మాలోత్ రాము , బండి నాగేశ్వరరావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్ , సుధీర్ , ప్రేమ్ కుమార్ , నర్సి రెడ్డి , బాతులసుధాకర్ , హనుమంతరావు , కొంటె ముక్కుల నాగేశ్వరరావు , బోడ ఉపేందర్ నాయక్ , రమేష్ , తారా దేవి , జోష్నా నాయక్ , దొనబండ కాంగ్రెస్ కమిటీ నాయకులు, నవీన్ నాయక్ , కృష్ణ , రమేష్ , లచ్చిరాం తండా గ్రామ సీనియర్ నాయకులు కృష్ణ ప్రసాద్ , బిక్క, ఉదయ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె సిద్దయ్య , జక్కం స్వాతి , సాదిక్ పాషా , రహీం , గ్రామస్తులు గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం

- ఎమ్మెల్యే పాయంకి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు

కరకగూడెం,ప్రభాతవార్త:





మండల పర్యటనలో భాగంగా , తాటిగూడెం, వెంకటాపురం,వట్టం వారి గుంపు ,చిర్రమళ్ళ పంచాయితీల పరిధిలోని గ్రామాలలో 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన,పలు సిసి రోడ్లు ,20 లక్షల రూపాయల రఘునాథపాలెం నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు .అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగ తక్షణమే స్పందించి తగు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయించి ప్రజల కష్టాలను తీరుస్తున్న ఎమ్మెల్యే పాయం కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నియోజవర్గ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి, పీసీసీ నాయకులు చందా సంతోష్ ,మండల నాయకులు ఎర్ర సురేష్,కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు ,మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# కారల్ మార్క్స్ సిద్ధాంతంతోనే మ్యూనిస్టు పార్టీలు

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి

మణుగూరు, ప్రభాతవార్త, మే 05 ః



ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలు కాలర్ మార్క్స్ సిద్దాంతం మీద ఆధారడి ఉన్నాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కారల్ మార్క్స్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థను ఏవిధంగా ఎదుర్కోవాలి, శ్రామిక కార్మిక వర్గాన్ని ఏ విధంగా కాపాడుకెవాలని మార్క్స్ సిద్దంతం ద్వారా ప్రపంచానికి తెలిసిందన్నారు. తొలుత కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్, జీవీ, రాములు, సంపత్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 05:



వేసవి సెలవులు దృష్ట్యా విద్యార్థుల శారీరక మానసిక వికాసాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల ఐదవ తారీకు నుండి ఉచిత వేసవి శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుంది అని అశ్వాపురం మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఈనెల 5వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఈ వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని,ఈ తరగతులను 6 నుండి 9 తరగతి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు,వేసవి సెలవులకు పలు ప్రభుత్వ హాస్టల్స్ నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల ఎవరైనా ఉపయోగించుకోవచ్చు అని అన్నారు. ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు ఈ తరగతులు నిర్వహిస్తామని ఇందులో విద్యార్థిని విద్యార్థులకు రెండు రోజులు ఇండోర్ గేమ్స్, రెండు రోజులు తోట పని విత్తనాల సేకరణ, రెండు రోజులు చిత్ర నైపుణ్యము, ఒకరోజు పేపర్ క్రాఫ్ట్,రెండు రోజులు వైజ్ఞానిక ప్రయోగాలు, రెండు రోజులు ఇష్టమైన క్రీడలు మూడు రోజులు కంప్యూటర్ శిక్షణ, చివరి రోజు శిక్షణ తరగతులలో నైపుణ్యం చూపిన విద్యార్థులను ప్రోత్సహించటం లాంటివి ఈ 15 రోజులు శిక్షణ తరగతులు జరుగుతాయని అన్నారు. ప్రతిరోజు 20 నిముషాలు యోగ, పది నిమిషాలు మానసిక ప్రశాంతత, ఒక గంట నీతి కథలు లాంటివి చేయిస్తామని సోమవారం సుమారుగా 30 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని ప్రతి ఒక్క తల్లిదండ్రులు మీ పిల్లలను ఈ శిక్షణ తరగతులకు చేర్పించే విధంగా చూడగలరని ప్రతిరోజు తరగతి అనంతరం పిల్లలకు స్నాక్స్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీడీఓ వరప్రసాద్, పంచాయతీ సెక్రటరీ సైదులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి హెల్త్ క్యాంపు విజయవంతం

మణుగూరు, ప్రభాతవార్త, మే 05 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, వైద్యఆరోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలోని విఠల్‌రావునగర్ గ్రామంలో నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతమైందని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో డాక్టర్ శేషగిరిరావు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్‌వో ఆర్.భాస్కర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ అవినాష్, మేనేజ్మెంట్ ట్రైనీ సాయిశ్వేత, వైద్యసిబ్బంది రూపశ్రీ, నాగమణి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

పినపాక ప్రభాతవార్త, మే 05:



మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000 పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని సోమవారం జివిఆర్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్య బోధన చేసిన ఉపాధ్యాయులు చారి,ఉప్పలయ్య, కుద్దుస్ , ఇంద్రసేనారెడ్డి, ఇందిరా, పాల్గుణలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని,విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.పదో తరగతిలో కలిసి చదువుకున్న విద్యార్థులంతా 25 ఏళ్ల తర్వాత ఒక చోట చేరి సందడి చేశారు. కార్యక్రమలో 60 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం పూట అధ్యాపకుల ప్రసంగాలతో భావోద్వేగంగా సాగిన కార్యక్రమం సాయంత్రం విద్యార్థుల సందడి, డ్యాన్స్‌తో సరదాగా ముగిసింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంట రవీందర్ రెడ్డి, భద్రయ్య,వెంకటేశ్వర్లు, రమేష్, విజయభాస్కర్, సర్వేస్,రాము,రమేష్, సురేష్,బ్రుహస్పతి, దొడ్డి శ్రీనివాస్, రామకృష్ణ,భాస్కర్, నారాయణ,రేణుక, ఝాన్సీ,మాధవి, వెంకటరమణ,సరళ, నాగలక్ష్మి, భాగ్యశ్రీ ,జ్యోతి, లక్ష్మమ్మ, వెంకటరమణ, కృష్ణకుమారి,సరళ, వెంకటరమణ,జ్యోతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఇంకుడు గుంతలు

-మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు దాక్టర్ నిశాంత్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, మే05 :



అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో జల్ సంచయ్ జన్ భాగిదారి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు తీసినట్లు మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు దాక్టర్ నిశాంత్‌రావు తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు పీహెచ్‌సీ ఆవరణంలో స్వచ్ఛదంగా వైద్యులు, వైద్యసిబ్బంది కలిసి ఇంకుడు తీసినట్లు, అన్ని సబ్ సెంటర్లలో కూడా తీసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రైతకు డిజిటల్ గుర్తింపు కార్డు

-మణుగూరు ఏఈవో కొమరం లక్ష్మణరావు



మణుగూరు, ప్రభాతవార్త, మే05:

ప్రతి రైతకు డిజిటల్ గుర్తింపు కార్డు జారీ చేయనున్నట్లు మణుగూరు ఏఈవో కొమరం లక్ష్మణరావు తెలిపారు.ఆయన సోమవారం మణుగూరు మండలం గుట్ట మల్లారం నందు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ ప్రక్రీయను ఏవో రాహుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రతి ఒక్క రైతు తప్పని సరిగా తమ భూములను ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆధార్ కార్డు మాదిరిగానే డిజిటల్ గుర్తింపు కార్డ్ అందజేస్తుందని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు మేధా-యోగా శిక్షణ

మణుగూరు, ప్రభాతవార్త, మే05 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మేధా-యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ కార్యక్రమాన్ని ఏరియా జీఎం దుర్గం రామచందర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యంలో ఉత్సహంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దండు దుర్గ, పీకేఓసీ పీవో బి. శ్రీనివాసచారి, సర్వే ఆఫీసర్ సర్వర్ నబి తదితరులు పాల్గొన్నారు.

# రెండు నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇల్లందు అర్బన్, మే 5, ప్రభాతవార్త:**



ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. సోమవారం ఇల్లందు ఆర్టీసీ డిపోలో నూతన 2 బస్సు సర్వీసులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక బస్సు కొత్తగూడెం, పాల్వంచ మీదుగా మణుగూరు, మరోక బస్సు కొత్తగూడెం మీదుగా సత్తుపల్లి వరకు నడపనున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆర్టీసీ బస్సులో కొంత దూరం ప్రయాణించారు. ఎమ్మెల్యేను ఆర్టీసీ సిబ్బంది



శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిపో మేనేజర్, డిపో కంట్రోలర్, ఆర్టీసీ సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, యువజన, ఐఎన్టియుసి, యువజన విభాగం, మహిళా కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మావోయిస్టుల పేరుతో అక్రమ వసూళ్లు : డి.ఎస్.పి చంద్రభాను

**గుండాల, మే 5 ప్రభాతవార్త:**

మావోయిస్టుల పేరుతో వ్యాపారస్తులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు మాజీ నక్సలైట్లను అరెస్టు చేసినట్లు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ గుండాల ఎస్సై రవూఫ్ తమ సిబ్బందితో కలిసి ఈ రోజు పెట్రోలింగ్ కు వెళుతుండగా తురుబాక గ్రామం నందు రోడ్డుపై ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా వారిని పట్టుకొని విచారించగా వారి పేర్లు 1.పాయం రాజేందర్ ఆళ్లపల్లి మండలం నడిమిగూడెం గ్రామం కాగా గుండాల మండలం గణపురం గ్రామానికి చెందిన కల్తీ పాపయ్య ఇద్దరు గతంలో ప్రజా ప్రతిఘటన దళంలో పనిచేసినట్లు తెలిపారు. కల్తీ పాపయ్య 2010 సంవత్సరంలో హత్యా ప్రయత్నం కేసులో అరెస్ట్ అయ్యి జైలు జీవితం గడిపాడని. పాయం రాజేందర్ గతంలో ప్రజా ప్రతిఘటన దళంలో పని చేసి ఆళ్లపల్లి పోలీసుల ఎదుట లొంగి పోయాడు అని తెలిపారు. వీరిద్దరూ జల్సాలకు అలవాటుపడి ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఉదేశ్యంతో మావోయిస్టు పార్టీ పేరు చెప్పి గుండాల,ఆళ్లపల్లి మండలాల వ్యాపారస్తులను గత రెండు,మూడు నెలల నుండి ఫోన్లు చేసి పార్టీ ఫండ్ కోసం డబ్బులు కావాలని బెదిరిస్తున్నట్లు తెలిపారు.ఈ రోజు వీరిద్దరిని అరెస్ట్ చేయడం జరిగింది.వీరి ఇరువురి నుండి 5000



రూపాయలు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొననైనది. నిషేధిత మావోయిస్టులది కాలం చెల్లిన సిద్ధాంతాలని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టు ఉనికి అనేది లేదని ఇల్లందు డి. యస్. పి. చంద్రభాను తెలిపారు.ఎవరైనా మావోయిస్టుల పేరుతో ఫోన్లు చేసి బెదిరిస్తే ప్రజలు ఎటువంటి భయబ్రాంతులకు గురి కాకుండా పోలీస్ వారికి పిర్యాదు చేయవలసిందిగా కోరారు.వీరిని పట్టుకోవటం లో కృషి చేసిన గుండాల సి. ఐ. లోడిగ రవీందర్, యస్. ఐ. సైదా రావూఫ్, పి. సి. వెంకటేశ్వర్లు ను డి. యస్. పి. గారు అభినందించినారు.

# అటవీ ఉత్పత్తులను డిఆర్ డిపో ద్వారా కొనుగోలు చేయాలి..



**గుండాల మే 5 ప్రభాతవార్త ;**

అటవీ ఉత్పత్తులైన ముష్టి గింజ, ఇప్పపప్పు, ఇప్పపువ్వు, కరక్కాయ తదితర అటవీ ఉత్పత్తులను గిరిజన సహకార సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని జీసిసి డి ఏమ్ కొడిపే సమ్మయ్య కోరారు. సోమవారం మండలంలో గిరిజన గ్రామాల్లోని డిఆర్ పరిశీలించి అటవీ ఉత్పత్తి సేకరణ దారులకు అవగాహన కల్పించారు. మధ్యవర్తి దళారులకు అటవీ ఉత్పత్తులను తక్కువ రేటుకు అమ్మి మోసపోవద్దని సూచించారు. అంతేకాకుండా క్రితంలో మండల కేంద్రంలో మాత్రమే జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేసేవారిని, ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాల్లోని ముత్తాపురం, సాయనపల్లి, లింగగూడెం, మామ కన్ను వంటి డి ఆర్ డిపో లలో కూడా కొనుగోలు చేసే అవకాశం కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మేనేజర్ నరసింహ, అకౌంటెంట్ భూషయ్య, భద్రాచలం అకౌంటెంట్ ఖీహిం, గుండాల మండల సిసిసి సిబ్బంది పాల్గొన్నారు.

# జస్టిస్ ఎండి. ప్రియదర్శినీ అకాలమరణం

## - ఇల్లందు బార్ అసోసియేషన్ తరపున నివాళులు



**ఇల్లందు టౌన్, మే 5, ప్రభాతవార్త:**

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలందించిన జస్టిస్ ఎండి. ప్రియదర్శిని అకాల మరణం పట్ల ఇల్లందు బార్ అసోసియేషన్ సంతాపం ప్రకటించింది. సోమవారం ఇల్లందు కోర్టు ఆవరణంలో అత్యవసర సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి చిత్రపటానికి పూలమాలలు అర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి మాట్లాడుతూ "జస్టిస్ ప్రియదర్శిని పలు కీలకమైన, సంచలనాత్మక తీర్పులు ఇచ్చిన న్యాయమూర్తి. నిస్వార్థంగా న్యాయసేవలు అందించి, విశేషమైన మానవీయ విలువలను పాటించిన వ్యక్తి." అని పేర్కొన్నారు. ఆమె మరణం న్యాయవ్యవస్థకు తీరని లోటు అంటూ ప్రతి ఒక్కరూ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రెండు నిమిషాలు మోనం పాటించారు. ఇట్టి సంతాప సభ కార్యక్రమంలో ఇల్లందు బాగా అసోసియేషన్ ప్రెసిడెంట్ కాంపల్లి ఉమామహేశ్వరరావు, వినోద్, దంతాల ఆనంద్, చెన్నకేశవరావు, సుడిగాలి వెంకట్ నర్సయ్య, సత్యనారాయణ ,బాలకృష్ణ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ఇల్లందు ఏరియాలో జియం (సెక్యూరిటీ) పర్యటన

**ఇల్లెందు అర్బన్, మే 5, ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ సి అండ్ యండి ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఇల్లందు ఏరియాలోని సింగరేణి స్థలాలను సోమవారం జియం (సెక్యూరిటీ) చందా. లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఇల్లందులోని సింగరేణి స్థలాలు గురించి ఏరియా సెక్యూరిటీ ఆధికారి అంజి రెడ్డిని అడిగి తెలుసుకోని, వాటిని కబ్జా కాకుండా చూడాలని, ఎవరైనా సింగరేణి స్థలాలు కబ్జా చేస్తే సింగరేణి సంస్థ వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. సింగరేణి ఖాళీ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేస్తామని తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించి సెక్యూరిటీని సిబ్బందిని పెంచాలన్నారు. సింగరేణి సంస్థ కేబుల్ మెటీరియల్ దొంగతనం కాకుండా చూడాలని సూచనలు చేశారు. అనంతరం జెకె ఓసిలోని స్క్రాప్ యార్డ్, పాత టైర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆధికారి అంజి రెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# జియంకు సమ్మె నోటిస్ అందజేసిన సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాం

**ఇల్లెందు అర్బన్, మే 5, ప్రభాతవార్త:**



రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు పెంచడంలో జాప్యం తగదనీ, జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఇల్లందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి జనరల్ మేనేజర్ జిఎం వీసం కృష్ణ సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. అనంతరం ఎస్ ఏ నబి, మల్లెల వెంకటేశ్వర్లు, బి రామ్ సింగ్, పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె జాతీయ సంఘాలతో పాటు రాష్ట్ర సంఘాలు కూడా ఈ సమ్మెలో10 డిమాండ్లతో, కనీస వేతనం 26 వేలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు చట్టప్రకారం వేతనాలు పెంచాలన్నారు. ఇంకా తదితర డిమాండ్లతో సమ్మెలో పాల్గొంటున్నాయి అన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచక 8 సంవత్సరాలు అయిందన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సింగరేణి కాంటాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులు నిరువదిక సమ్మెకు పిలుపు ఇవ్వవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాయం వెంకన్న, తాళ్లూరి కృష్ణ, రఘు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు

# భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, మే 5 ప్రభాతవార్త:



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో సోమవారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పోడు భూములను సస్యశ్యామలం చేయాలనే ధృఢ సంకల్పంతో 100శాతం సబ్సిడీతో సోలార్ విద్యుత్ బోర్‌లు, మోటర్‌లు ఇస్తున్న తరుణంలో అశ్వారావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందుకు భట్టికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా అశ్వారావుపేట మండలంలోని ఆసుపాకల 225/33కెవి మంజూరి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదేక్రమంలో ములకలపల్లి మండలం కమలాపురంలో 225/33కెవి మంజూరి చేయాలని వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని కావిడగుండ్ల, అశ్వారావుపేట, అచ్యుతాపురం, తిరుమలకుంట, పార్కెలగండి గ్రామాలలో నూతనంగా మంజూరైన సబ్‌స్టేషన్‌ల శంకుస్థాపనలకు, పైలెట్ ప్రాజెక్ట్ బెండాలపాడు గ్రామంలో బోర్ల ప్రారంభోత్సవాలకు విచ్చేయాలని కోరుతూ ఇన్విటేషన్‌ను అందజేశారు.

# పేటలో ప్రారంభమైన వేసవి శిక్షణా శిబిరం

అశ్వారావుపేట టౌన్, మే 5 ప్రభాతవార్త:



స్థానిక హైస్కూల్‌లో సోమవారం ఉచిత వేసవి శిక్షణా శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని హెచ్‌ఎం పి హరిత ప్రారంభించి మాట్లాడుతూ ఈ శిబిరం నేటి నుండి ఈనెల 22 తేదీ వరకూ జరుగుతుందని శిక్షణలో ఇండోర్, అవుట్‌డోర్ ఆటలు, యోగా, మాల్గుడి కథలు, పెయింటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉదయం 8 నుండి 11గంటల వరకూ జరిగే ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా శిబిరంలో పాల్గొన్నవారికి అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, నర్సింహారావు, బాలికల పాఠశాల హెచ్‌ఎం కొండలరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్త కార్యక్రమం

- రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన
- పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి

అశ్వారావుపేట అర్బన్, మే 5 ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని సోమవారం స్థానిక వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతువేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వి.బాబూరావు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్‌కుమార్, ఎడిఎ రవి కుమార్, ఎడిహెచ్ డాక్టర్ ప్రదీప్ తదితరులు పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు మాట్లాడుతూ రైతు సోదరులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదులను భద్రపరచుకొని, ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించినట్లయితే రైతులు నష్టపోకుండా ఉంటారు అన్నారు. రైతులు తమకు కావలసినటువంటి విత్తనాలు, రసాయనాలు కొనుగోలు చేసేటప్పుడు తమ పంట ఉత్పత్తులను అమ్మేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏళ్ల తరబడి ఒకే పంట వేయకుండా కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలని, పంట మార్పిడి వల్ల భూసారం పెరిగి చీడపీడల ఉధృతి తగ్గి దిగుబడులు పెరిగే అవకాశం ఉందని వివరించారు. అనంతరం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సిఫార్సు చేసిన మేర ఎరువులను వాడాలని, అదే విధంగా యూరియాను భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా తగిన మోతాదులో దఫాలుగా కొద్దికొద్దిగా వేసుకోవడం ద్వారా పంట ఏపుగా పెరిగి నాణ్యమైనటువంటి దిగుబడును రావటంతో పాటు, చీడపీడల ఉధృతి కూడా తగ్గి తద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. అనంతరం ఏ డి ఏ రవికుమార్ మాట్లాడుతూ సాగు వీటిని ఆదా చేసుకునేటువంటి మార్గాలను రైతులకు వివరించారు. సాగునీరు, నేల కాపాడుకుంటేనే భావితరాల భవిష్యత్తు బంగారం ఏమవుతుంది అన్నారు. ఏ డి హెచ్ డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ పశు పోషణ పై రైతులు ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ పెట్టాల్సినటువంటి అవసరం ఎంకైతెనా ఉంది అన్నారు. పశు పోషణ ద్వారా పాలు మరియు పాల ఉత్పత్తులతో పాటు పంట భూములకు కావలసిన, సేంద్రియ పదార్థం కూడా లభిస్తుంది అన్నారు. సేంద్రియ పదార్థాన్ని వాడటం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. చెట్ల పెంపకం ద్వారా కలిగే ప్రయోజనాలను అదేవిధంగా ఆయిల్ ఫామ్ తోటల సాగులో పాటించాల్సినటువంటి మెలకువలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, శాస్త్రవేత్తలు డాక్టర్ కే. నాగాంజలి, డాక్టర్ ఎం రాంప్రసాద్, డాక్టర్ ఎస్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ టీ పావని, డాక్టర్ నీలిమ, డాక్టర్ పి శ్రీలత, డాక్టర్ కే కోటేశ్వర్, డాక్టర్ కృష్ణ తేజ, డాక్టర్ ఆర్ రమేష్, డాక్టర్. చరాన్సీ, అశ్వరావుపేట రైతులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.






# నైపుణ్యాభివృద్ధి కోసమే ప్రత్యేక సమ్మర్ క్యాంప్‌లు

- ఎంఇఓ కీసరి లక్ష్మి




దమ్మపేట, మే 5 ప్రభాతవార్త:

విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీయడం కోసం సమ్మర్ క్యాంప్‌లు బాగా ఉపయోగ పడతాయని ఎంఇఓ కీసరి లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంప్‌లు ప్రారంభమయ్యాయి. మండలంలోని పట్వారిగూడెం, దమ్మపేట, మల్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శిక్షణ తరగతులను హెచ్‌ఎం, అమ్మఆదర్శ కమిటీ, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. ఇందుకు గాను ప్రతీ పాఠశాలకు 100మంది విద్యార్థులకు అవకాశం ఇవ్వగా నలుగురు టీచర్‌లను ఏర్పాటు చేసి వారికి అల్పాహారం అందజేయనున్నట్లు ఎంఇఓ కీసరి లక్ష్మి తెలిపారు. వేసవిలో విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇవ్వడంకోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి వారి నైపుణ్యాభివృద్ధికి కృషిచేయనున్నట్లు ఎంఇఓ తెలిపారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకూ ఈ కార్యక్రమం ఉంటుందని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో వివిధ విభాగాలలో శిక్షణతో పాటు ఆటపాటలతో కంప్యూటర్ విద్య, వ్యాయామ విద్య, ఆర్ట్, యోగ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 21వరకూ జరుగు ఈ సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అమ్మ ఆదర్శ కమిటి సభ్యులు, గ్రామస్థులు, విద్యార్థులు, హెచ్‌ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి మృతిపట్ల సంతాపం

దమ్మపేట, మే 5, ప్రభాతవార్త:



తెలంగాణ హైకోర్టు జడ్జి గిరిజ ప్రియదర్శిని ఆకస్మిక మృతిపట్ల దమ్మపేట బార్ అసోసియేషన్ తమ సంతాపాన్ని తెలియజేసింది. ఈమేరకు సోమవారం కోర్టు విధులను బహిష్కరించి జడ్జి మృతికి చింతిస్తూ ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ మౌనం పాటించారు. అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ జూనియర్ సివిల్ జడ్జి భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్, గొంది మురళీమోహన్, ముప్పిడి శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్రబాబు, బాలరాజ్, నల్లపు ఉదయ్, సంధ్యారాణి, తర్నాటి సంజయ్, నరేంద్ర, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల సందర్శన

**తల్లాడ, మే 05, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు కళ్యాణపు కృష్ణయ్యలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు సరిగ్గా జరగడం లేదని, అకాల వర్షాలకు ధాన్యం తడిసి పాడైపోతుందని, గన్ని బ్యాగ్స్ కొరత ఉందని, లారీలు రావడం లేదని, కాటా బస్తాలను కొనుగోలు సెంటర్ల వద్దే ఉంచడం వలన వాటికి కాపలా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తదితర సమస్యలను వెల్లడించారు. ఈ సమస్యలన్నింటిని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చరవాణి ద్వారా సివిల్ సప్లై డిఎం సివిల్ సప్లై డిటి తల్లాడ తహాశీల్దార్‌తో సంప్రదించగా వెంటనే గన్నీ బ్యాగ్స్ పంపిస్తామని లారీలను పంపిస్తామని హామి ఇవ్వడంతో ఆందోళనకు సిద్ధమైన రైతులు విరమించుకున్నారు. సమస్యలను పరిష్కరించకపోతే తల్లాడ తహాశీల్దార్ కార్యాలయాన్ని మండల వ్యాప్త రైతులను సమీకరించి ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు ఐలూరి రామిరెడ్డి, కట్టా దరగయ్య, దూల జనార్ధన్, చిన్న కృష్ణారెడ్డి, వర కిషోర్‌రెడ్డి, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఐకాన్ అవార్డు అందుకున్న బాలు కాంపల్లి



**తల్లాడ, మే 05, ప్రభాతవార్త**

హైదరాబాద్ బిర్లా సైన్స్ భాస్కర్ ఆడిటోరియంలో జరిగిన సాయి ఆలైఖ్య సాంస్కృతిక సేవా సంస్థ అరుణ ఉపాదృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గద్దర్ ఐకాన్ అవార్డును తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కవి, గాయకుడు బాలకృష్ణ అలియాస్ బాలు కాంపల్లి స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు రావడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కవులు, కళాకారులు, రెడ్డిగూడెం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అక్రమ వలసదారులను గుర్తించండి



**తల్లాడ, మే 05, ప్రభాతవార్త**

మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నివాసముంటున్న రోహింగ్యాలను గుర్తించి దేశ భద్రత దృష్ట్యా వారిని తక్షణమే దేశం విడిచి వెళ్ళేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బిజేపి ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్, పోలీస్ అధికారికి వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు చల్లా నాగులు, నాయకులు రాయల రమేష్, గొల్లమండల నరేష్, సాయి చంద్, చల్లా రాము, పులి వెంకటేశ్వర్లు, రామారావు, మలేడు వెంకటయ్య, వేము అశోక్ తదితులున్నారు.

# వైరా మండల యాదవ సంఘం అధ్యక్షులుగా జవ్వాజి నాగరాజు

**వైరారూరల్, మే05, ప్రభాతవార్త:**



వైరా మండలం యాదవ సంఘం అధ్యక్షులుగా వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన జవ్వాజి నాగరాజు నియమితులయ్యారు. దానికి సంబంధించిన నియామక పత్రాన్ని యాదవ సంఘం పెద్దలు, మాజీ డిసిసిబి చైరనమన్ కూరాకుల నాగభూషణం జవ్వాజి నాగరాజుకు అందించారు. ఈ సందర్భంగా జవ్వాజి నాగరాజు యాదవ పెద్దలు కూరాకుల నాగభూషణం, గుమ్మా రోశయ్యతో పాటుపలువురు యాదవ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# సహచరుడికి బాసటగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**వైరా, మే05, ప్రభాతవార్త:**



వైరా మండలం రెబ్బవరం జిల్లా పరిషత్ పాఠశాల పదో తరగతి 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, శస్త్ర చికిత్స చేయించుకున్న తమ సహచరుడు నోముల రవికుమార్‌కు రూ.55వేలు చెక్ అందించి బాసటగా నిలిచారు. వృత్తి రీత్యా కృష్ణా జిల్లా, నందిగామలో స్థిరపడ్డ రవికుమార్ కుడిచేయి గత ఏడాది గానుగ మిల్లులో పడి, చేతి ఎముక నాలుగు చోట్ల విరగడంతో పాటు, చేతి నరాలు సైతం దెబ్బతిన్నాయి. ఈ నేపదనయంలో అతనికి మళ్లీ శస్త్ర ఇకిత్స చేయాల్సి వచ్చింది. ఇటీవల అతని కుడిచేతి నరాలకు గాను ఏపి రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించారు. అందుకు గాను పెద్ద మొత్తంలోనే ఖర్చు అయింది. శస్త్ర చికిత్స చేపించుకొని కష్టాల్లో ఉన్న తమ సహచరుడికి కొంతైనా ఆర్థిక చేయూత అందించాలనే సంకల్పంతో పదో తరగతి పూర్వ విద్యార్థులంతా కలిసి రూ.55వేలు సమకూర్చారు. అట్టి మొత్తానికి సంబంధించిన చెక్‌నో సోమవారం వైరా పట్టణంలో బాధితుడు రవికుమార్‌కు అందించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు బాధితుడి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని తామున్నామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బాలబోయిన నర్సింహారావు, సీనియర్ పాత్రికేయులు షేక్ ఇబ్రహీం, కస్తాల వినోదలక్ష్మి, బండారు జ్యోతి, మేడగాని కిరణ్‌కుమార్, పల్లపోతు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పాకిస్తానీయులను తక్షణమే బహిస్కరించాలి..

## - తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన బీజేపీ నాయకులు

**కొణిజర్ల మే05 ప్రభాతవార్త:**

భారత్ లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీయులను తక్షణమే బహిష్కరించాలని సోమవారం కొణిజర్ల మండల కేంద్రంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో, స్థానిక మండల అధ్యక్షులు కవిడే మురళీ కృష్ణ ఆద్వర్యంలో ఏర్పాటు చేయబడిన ర్యాలీలో భాగంగా స్థానిక మండలం తహసీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ను కలిసి భారత దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్థానీ జాతీయుల వల్ల దేశ శాంతి భద్రతలు ముప్పు వాటిల్లుతుందని, ఉగ్రవాదులకు, సహాయ సహకారాలు అండిచడం ద్వారానే పెగల్గంలో 26 మంది అమాయక పౌరుల ప్రాణాలు పోయాయని, ఇలాంటీ దాడులు భవిష్యత్తులో జరగకుండా ఉండాలంటే తక్షణమే అక్రమ వలస దారులను భారత్ నుండి పంపించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బండారు నరేష్ అడ్వకేట్, జిల్లా నాయకులు తుప్పతి మల్లీకర్జున్, నరేష్, రాంబాబు, రాజేష్ యాస బాలకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# బీసీ హాస్టల్ స్థలంలో ఇనుపకంచె ఏర్పాటు

**కారేపల్లి మే 5 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో గల బీసీ హాస్టల్ కు కేటాయించిన ప్రభుత్వ స్థలం లో కంచ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 38 లో బీసీ హాస్టల్ కు కేటాయించిన స్థలం ఆక్రమణకు గురవుతుందని.. స్థానికులు ఆందోళన వ్యక్తం చేయడంతో స్పందించిన జిల్లా కలెక్టర్.. రూ 3 లక్షలు నిధులను జిల్లా పంచాయతీరాజ్ శాఖకు కేటాయించారు. ఈ క్రమంలో. హాస్టల్ కు కేటాయించిన స్థలంలో ఇనుపకంచ ఏర్పాటు చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా.. అధికారులు ఇనుపకంచ ఏర్పాటు చేశారు. కంచె ఏర్పాటు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తురక నారాయణ, కెతిమాల శ్రీను, పాలిక ముత్తయ్య, తురక సాంబయ్య, పోతు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సంస్థాగత నిర్మాణమే టిడిపికి బలం

## - పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి రామచందర్ రావు

**కామేపల్లి, మే 5 ప్రభాతవార్త :**

సంస్థాగత నిర్మాణమే టిడిపి పార్టీకి బలం అని టిడిపి మహ బూబాద్ పార్లమెంటరీ ఇంచార్జి కొండపల్లి రామచందర్ రావు, రాష్ట్ర మాజీ కార్యదర్శి సుతార పు వెంకట నారాయణ, ఇల్లం దు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ్డ వంశీ లు అన్నారు. కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సోమవారం టిడిపి పార్టీ మండల ముఖ్య కార్యకర్త ల సమావేశం జరిగింది. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో టిడిపి మద్దతు ఇచ్చే పార్టీ అధికారంలోకి రాబోతుం దని తెలిపారు. టిడిపి పార్టీ కార్యకర్తలు సైనికుల పనిచేసి రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి పార్టీ బలం నిరూపించా లని అన్నారు. ప్రతి కార్యకర్తకు టిడిపి పార్టీ అండగా ఉంటుం దని పేర్కొన్నారు. స్థానిక సంస్థ గత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. మండల కమిటీ అనంతరం గ్రామ కమిటీలు నిర్మాణం ఏర్పాటు చేసుకొని పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం మండల పార్టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయ ణ, నియోజకవర్గ నాయకులు కొమ్మినేని సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు అజ్మీర హ రినాయక్, మండల నాయకు లు ములకలపల్లి నాగేశ్వరరా వు, తోటకూరి ఉపేంద్రరావు, సుందర్, పేరసాని ప్రసాద్, బొల్లు రాఘవయ్య, పుచ్చకా యల రామకృష్ణ, గోకర ఉపేం దర్, చెరుకుపల్లి నరసింహారా వు, చైతన్య, దేవేందర్ నాయక్, జక్కంపూడి ఉపేందర్, సోమన బోయిన మల్లికార్జున్, మాధవ రావు, ఎల్లంకి నవీన్, రాంబా బు, జానయ్య, నాగయ్య, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమంపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష...

**సత్తుపల్లి మే 5 (ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలుఅమలు తీరుపై నియోజకవర్గంలోని అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి, ఏం సూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, మండలాల్లో జరుగుతున్న, త్వరలో ప్రవేశపెట్టనున్న పథకాలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీరుపై మండలాల్లోని అధికారులతో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద సుదీర్ఘంగా చర్చలు జరిపారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, త్వరలో కొత్తగా ప్రవేశపెట్టే పథకాలు గురించి అర్హులైన పేదలందరికీ సక్రమంగా అందుతున్నాయా లేదా అనే వాటిపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. గ్రామాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విధానంపై అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాపు ల్లో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం అందరికీ అందుతున్నాయా లేదా అని, ప్రభుత్వం పేదవాడు కోసం కల్పించిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారందరికీ అందుతున్నాయా లేదా, కొత్తగా రేషన్ కార్డులు కావలసిన వాళ్ల దరఖాస్తులు ఎంతమంది చేశారు, రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంతమంది యువకులు దరఖాస్తు చేసుకున్నారు, ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర వాటిపై ఎమ్మెల్యే డాక్టర్



మట్టా రాగమయి దయానంద అధికారులని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శకమైన పాలన అందిస్తున్నారని,ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అర్హులైన పేదవారికి అందాలని అన్ని శాఖల అధికారులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ సత్తుపల్లి కల్లూరు ఏఎంసి చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన తాసిల్దార్లు ఎంపీడీవోలు ఇతర శాఖల అధికారులు తోపాటు పార్టీ ప్రముఖులు వల్లగుండ్ల నరసింహారావు భీమిరెడ్డి సుబ్బారెడ్డి దొడ్డ శ్రీనివాసరావు ఇమ్మి నేని ప్రసాదు గాదె చెన్నారావు పింగళి శామ్యూల్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అక్రమ వలసదారులను గుర్తించండి

**- అధికారులకు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు**

**సత్తుపల్లి మే 5 (ప్రభాతవార్త :**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దారుణంగా హత్య చేసిన సంఘటనకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ హర్షిస్తున్నారు. దీనిలో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు, సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో సత్తుపల్లి తహసిల్దార్, సీఐ టి కిరణ్ కి అక్రమ వలసదారుల విషయమై సోమవారంవినతి పత్రం అందించడం జరిగింది. దేశంలో అక్రమ వలసదారులను గుర్తించి వారి వారి స్వదేశాలకు తిరిగి పంపుతున్న తరుణంలో, సత్తుపల్లి మండలంలో కూడా అనధికారికంగా నివసించే రోహింగ్యాలు, బంగ్లాదేశ్ పాకిస్తాన్ ల నుండి వలస వచ్చిన వారు ఉండే అవకాశం ఉందని, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి సారించి కార్డెన్ సెర్చ్ లాంటివి నిర్వహించి సరైన పత్రాలు లేని అక్రమ వలసదారులను గుర్తించి తిరిగి వారిని వారి వారి దేశాలకు పంపించాలని ఆ



వినతిపత్రంలో వారు కోరారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ తరహా సెర్చ్ జరుగుతుండటంవల్ల వేల సంఖ్యలో అక్రమ వలసదారులు బయటకు వస్తున్నారని అన్నారు. స్థానికంగా కూడా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రెవెన్యూ మరియు పోలీస్ శాఖకు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి అక్రమ వలసదారులను గుర్తించాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జోనల్ గద్ద నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి, షేక్ రహంతుల్లా, పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్, చీకటి వసంతరావు, ఏబీవీపీ నాయకులు మందా శివ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతులు ఆందోళన

**- రోడ్డుపై బైఠాయించిన రైతులు**

**- స్తంభించిన ట్రాఫిక్..**

**- ఏపిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు**

**కల్లూరు (ప్రభాతవార్త మే 5:**

కల్లూరు పట్టణం ప్రధాని రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులు రోడ్డుపై బైఠాయించి, ధాన్యం కొనుగోలు చేయాలంటూ ధర్నా చేశారు. పుల్లయ్య బంజర శివాలయం ఆవరణంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం కొనుగోలు జరగడం లేదని, ఆరుగాలం పండించిన పంట అకాల వర్షాలకు తడిసి నష్టం వాటిల్లుతుందని ఐకెపి సెంటర్ నిర్వాహకులు నిర్లక్ష్యం వల్ల చేతికి వచ్చిన పంట నేలపాలు అవుతుందని, ఆర్థికంగా నష్టపోతున్నామంటూ అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు సోమవారం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.ఐకెపి అధికారుల నిర్లక్ష్యం వల్ల, ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. దాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్న ఐకెపి ఏపిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.తరుగు పేరుతో రైతులను నిలువునా దోచుకుంటున్నారని, క్వింటాకు 6 కేజీల పైన తరుగు తీస్తున్నారని రైతులు



వాపోయారు. అకాల వర్షంతో వడ్లు తడుస్తున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి వడ్లు కాంటాలు వేసి, లారీలు సప్లై చేసి, ధాన్యం ఎగుమతి చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై హరిత ధర్నా జరుగుతున్న ప్రదేశానికి వచ్చి ఆర్డీవో తో రైతు సమస్యలపై మాట్లాడి, సమస్య పరిష్కారం అయ్యేందుకు రోడ్డుపై బైఠాయించొద్దని ఆర్డీవో ఆఫీస్ కి వెళ్లి మాట్లాడాలని రైతులకు చెప్పి ధర్నా విరమింపచేశా చేశారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సుబ్బారావు, కిష్టం శెట్టి నరసింహారావు, విక్రుతి శివరామ కృష్ణ, కురివేల కృష్ణ మాచారి, రంగు రవి, పెద్ద బోయిన శివకృష్ణ, మాడిశెట్టి విజయ్,కిష్టంశెట్టి నరసింహారావు, బుర్రి వెంకటరామయ్య, నీలం అంజయ్య, పుల్లయ్య బంజర ఐకెపి సెంటర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లయన్స్ క్లబ్ కోశాధికారి దారా శ్రీను జన్మదిన వేడుకలు

**కల్లూరు, మే 05, (ప్రభాతవార్త:**

కల్లూరు ఆర్యవైశ్య సభ్యులు, కల్లూరు లయన్స్ క్లబ్ కోశాధికారి లయన్ దారా శ్రీను జన్మదినం సందర్భంగా సోమవారం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న రోగులకు, ఆసుపత్రి సిబ్బంది కి ఫ్రూట్స్, బ్రెడ్ ప్యాకెట్స్, స్వీట్స్ దారా శ్రీను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇందోజు రమేష్, లయన్స్ సభ్యులు అనుములు వెంకటేశ్వరరావు, గురువిందల.అప్పలనాయుడు, రీజనల్ చైర్మన్ చలువాది నగేష్ , ధారా నాని మొదలగు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## రైతు గుర్తింపు కార్డుకు నమోదు చేసుకోండి

**- ఏడిఏ శ్రీనివాసరెడ్డి**

**సత్తుపల్లి మే 5 (ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 11 అంకెల రైతుల గుర్తింపు కార్డు కోసం ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని సత్తుపల్లి ఏ డి ఏ బి శ్రీనివాసరెడ్డి రైతులను కోరుతున్నారు. సత్తుపల్లి మండలంలో కొత్తూరు గంగారం, కాకర్లపల్లి గ్రామాల్లోని రైతు వేదికలో జరుగుతున్న ఫార్మర్ రిజిస్టర్ పోర్టర్ లో రైతులు నమోదు కార్యక్రమం పక్రియను సోమవారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఈ 11 అంకెల రైతుల గుర్తింపు కార్డు పొందిన ప్రతి రైతు కు కేంద్ర ప్రభుత్వం ద్వారా రైతులకు మంజూరయ్యే పథకాలు ఈ గుర్తింపు కార్డు ఉంటే లబ్ది పొందుతారని ఆయన అన్నారు. ఈ నమోదు ప్రక్రియ ఈనెల ఐదు నుండి ఒక నెల రోజులు పాటు గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు ఈ నమోదు ప్రక్రియను చేపడుతున్నారని వారిని సంప్రదించి రైతులు రిజిస్టర్ చేసుకోవాలని ఏడిఏ శ్రీనివాసరెడ్డి రైతులను కోరారు.11 2025 నాటికి డిజిటల్ సైన్ అయినా ప్రతి రైతు పాసుబుక్కు వారి ఆధార్ కార్డు ఫోన్ లింక్ అయినా బ్యాంకు పాస్ బుక్ ఇవి తీసుకొని వ్యవసాయ విస్తరణ నాధికారిని సంప్రదించాలని శ్రీనివాస్ రెడ్డి కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వై శ్రీనివాసరావు ఏ ఈ ఓ లు టి నరేష్ ఎస్ అనూష ఐ సాయి వాసంతి రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

# ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్‌గా మోడల్ అధ్యాపకుడు

**పెనుబల్లి, మే 05, (ప్రభాతవార్త:**




ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తమ సర్టిఫైడ్ ట్రైనర్ గా మోడల్ స్కూల్ లో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్న వరసా వెంకటేశ్వర్లు ను గుర్తిస్తూ సర్టిఫికెట్ జారీ చేసింది. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్, లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన వ్యక్తిగతమైన సమస్యలను అటంకాలను అధిగమించడానికి వీరి సేవలను వినియోగించుకునేటట్లు అర్హత కల్పించింది. నెల రోజులపాటు పైన చెప్పిన అంశాలలో శిక్షణ ఇచ్చి 98 స్కిల్ అచీవర్ గా గుర్తించామని పేర్కొంటూ ఆదివారం ఖమ్మంలో జరిగిన రీజియన్ త్రీ ట్రైనర్స్ క్యాంపులో అవార్డు ప్రధానం చేయడం జరిగింది. వివిధ సంస్థలు, వ్యక్తులు మీరు సేవలను ఉపయోగించుకొని ఉత్తమ జాతీయవాదులుగా స్కిల్డ్ పర్సన్స్ గా పెంపొందాలని కోరుకున్నారు.

# సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో భోజనం చేసిన రాయల

**-ఇది పేదల ఇందిరమ్మ ప్రభుత్వం**

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి, మే 5 ప్రభాతవార్తః**





కొరట్లగూడెం గ్రామం లోని కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, నిర్మల దంపతుల ఇంట్లో సోమవారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదుతో కల్సి ప్రభుత్వం చౌకదుకాణాల ద్వారా అందచేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేసారు. ప్రభుత్వ సన్న బియ్యం లబ్దిదారుడైన బచ్చలకూరి నాగరాజు, నిర్మల దంపతులు తమ కుటుంబానికి ప్రభుత్వ చౌకదుకాణం ద్వారా అందిన రేషన్ సన్న బియ్యంతో ఎంతో అభిమానంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదులను ప్రత్యేకంగా ఆహ్వానించి భోజనం ఏర్పాటు చేసారు. ఇదే రోజు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జన్మదినోత్సవం కావడంతో బచ్చలకూరి నాగరాజు, నిర్మల దంపతులు ఎంతో ఆనందోత్సవాలను వ్యక్తం చేయడం గమనార్హం. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజాపాలనను సాగిస్తోందని ఆయన చెప్పారు. గత పదేళ్ళుగా అసమర్ద ప్రభుత్వం నడిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ప్రభుత్వంను విమర్శించడం హస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలందరిని మభ్యపెట్టి, మోసం చేసి పదేళ్ళు అసమర్ద పాలన చేసారని ఆయన విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నది నిరుపేదల ఇందిరమ్మ ప్రభుత్వమని ఆయన చెప్పారు. తమను ఇంటికి ఆహ్వానించి ప్రభుత్వం అందచేస్తున్న సన్నబియ్యంతో భోజనం పెట్టిన బచ్చలకూరి నాగరాజు, నిర్మల దంపతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జన్మదినోత్సవంను పురస్కరించుకుని బచ్చలకూరి నాగరాజు, నిర్మల దంపతుల ఆధ్వర్యంలో బర్త్‌డే కేక్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మారె ్కట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, రాష్ట్ర యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు కొడాలి గోవిందరావు, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, కొత్తపల్లి సుబ్బయ్య, బచ్చలకూరి పెద్ద మైసయ్య, కుక్కల హనుమంతరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, యడవల్లి నాగరాజు, గట్టిగుండ్ల విజయ్, మారుతి కోటి, ధనావత్ సంతోష్ , నంబూరి నరేష్, బచ్చలకూరి వినోద్, బచ్చలకూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి రైతు చేయించుకోవాలి..



**కూసుమంచి, మే 5 (ప్రభాతవార్త) :**

మండలంలోని అన్ని క్లస్టర్లలో రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత రైతులను కోరారు. సోమవారం కూసుమంచి రైతువేదికలో వ్యవసాయాధికారిణి రామడుగు వాణితో కలిసి ఆమె ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ప్రతిరైతు రైతుగుర్తింపు కార్డు కొరకు నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటి రోజు సోమవారం మండలంలోని నాయకన్ గూడెం, కూసుమంచి, పాలేరు, పోచారం, జక్కేపల్లి, నేలపట్ల, జీళ్లచెరువు, చేగొమ్మ గ్రామాలలో ఈ కార్యక్రమం మొదలైందని తెలిపారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం పథకాలకు ఈ గుర్తింపు సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటామని తెలిపారు. రైతులు తమ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ లింకైన వివరాలు తీసుకుని రావాలని తెలిపారు. ఈ ప్రక్రియ ఏఈవో ద్వారా అన్ని గ్రామాలలో నిర్వహించబడుతుందన్నారు. అనంతరం ఏవో వాణి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వేసవి దుక్కులు చేసుకోవడం వల్ల కలిగే లాభాలు, భూసార పరీక్షల ఆవశ్యకత, విత్తనాల కొనుగోలు తదితర అంశాలగురించి రైతులకు అవగాహన కలిగించారు. అనంతరం నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సౌమ్య, ప్రియాంక, రవీందర్, వంశీకృష్ణ, సాయిరాం, నవీన్ పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో నేడు మంత్రి పొంగులేటి పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**కూసుమంచి, మే 5 (ప్రభాతవార్త) :**



రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ, పౌరసమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రకటించారు. ముందుగా ఉదయం 10గంటలకు కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం 10.30గంటలకు మల్లేపల్లి గ్రామం, 11గంటలకు జక్కేపల్లి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం పాలేరు గ్రామంలో పాలేరు అశ్వరావుపేట రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ నుంచి నేరుగా కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో జరిగే పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరుకానున్నారు.

## మంత్రి పొంగులేటి చొరవతో లారీలలో ధాన్యంను మిల్లులకు తరలింపు

**-మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు**

**నేలకొండపల్లి, మే 5 ప్రభాతవార్తః**



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఏర్పాటు చేసిన లారీలలో సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు దగ్గర ఉండి కాంటాలు వేసిన ధాన్యంను లారీలలోకి ఎక్కించి రైస్ మిల్లులకు తరలించారు. స్దానిక వ్యవసాయ మారె ్కట్ యార్డు నందు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేసిన ధాన్యంను రైస్‌మిల్లులకు తరలించేందుకు లారీల కొరత ఏర్పడింది. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధాన్యంను రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలను ఏర్పాటు చేసారు. దీంతో కాంటాలు వేసిన ధాన్యంను ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు దగ్గర ఉండి హమాలీలతో లారీలలోకి ఎక్కించి రైస్ మిల్లులకు తరలించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించినందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రేస్ నాయకులు కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ జాతీయులను దేశం నుంచి బహిష్కరించండి

**-మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన బిజెపి నేతలు**

**నేలకొండపల్లి, మే 5 ప్రభాతవార్తః**



భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను వెంటనే దేశం నుంచి బహిష్కరించాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నె కృష్ణారావు డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు వారు వినతిపత్రం అందచేసారు. పాకిస్తాన్ దేశీయులను దేశం నుంచి పంపించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా, మండల నాయకులు భవనాసి దుర్గారావు, ఎలిగేటి నర్సింహరావు, తోగాటి నాగాచారీ, కళ్యాణం నాగేశ్వరరావు, నాగసాయి, వెంకటేష్, గోపి తదితరులు పాలొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ అవకతవకలపై చెన్నారం గ్రామస్తుల ధర్నా



**నేలకొండపల్లి, మే 5 ప్రభాతవార్తః**

ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకల పై వెంటనే విచారణ జరిపి అర్హులైన లబ్దిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చెన్నారం గ్రామంకు చెందిన కొందరు నిరుపేద లబ్దిదారులు సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. గ్రామంలో గుడిసెలు, రేకుల షెడ్డుల్లో ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళ జాబితాలో చేర్చకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళ జాబితాలో పేర్లు చేర్చారని వారు ఆంధోళన జరిపారు. అనంతరం స్దానిక ఎంపిడివో యం.యర్రయ్యకు వారు వినతిపత్రంను అందచేసారు.

# మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి

**- 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించాలి**

**- అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్**



రుద్రంపూర్, మే 5 – ప్రభాతవార్త: ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తికి పూర్తిగా అనుకూలంగా ఉండే మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో ఆయన ఉత్పత్తి, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ లక్ష్యాలు సాధించాలని చైర్మన్ సూచించారు. ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకులో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన రీత్యా వీరి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని మరియు ఒక భూగర్భ గనిని ఎంపిక చేయాలని, ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళల చేతనే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా మరియు నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కనుక నాణ్యతపై కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పూర్తి పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ మరియు పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, జీఎం (సీపీపీ) ఎ.మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం మార్కెటింగ్ రాజశేఖరరావు, కార్పొరేట్ జీఎం లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్ ఎస్సై ప్రవీణ్‌కు మరో అత్యున్నత పురస్కారం...

**- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ అవార్డు అందుకున్న ఎస్సై**



కొత్తగూడెం క్రైం, మే 5 – ప్రభాతవార్త: కొత్తగూడెం టాస్క్‌ఫోర్స్ సీసీఎస్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న జలకం ప్రవీణ్ సోమవారం హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ పురస్కారం అందుకున్నారు. ప్రజల కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి 24 గంటలు కష్టపడుతున్న పోలీసుల సేవలను గుర్తించి వారికి జీ తెలుగు న్యూస్ ఈ అవార్డులను అందిస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి విశేష సేవలు అందించిన పోలీసు లకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారు లు, సిబ్బంది ప్రవీణ్ కుమార్ ను అభినందించారు. ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ... ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని, విధి నిర్వహణలో తనకు సహకరించిన జిల్లా అధికారులు, సహచర బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో పాటు స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, డీజీపీ డాక్టర్ జితేందర్, హైదరాబాద్ నగర కొత్వాల్ సీవీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**– ఉత్తమ సేవలకు గుర్తింపు...**

తాను చేసిన సేవలకు తగిన గుర్తింపు లభించిందని పలువురు ఎస్సై జలకం ప్రవీణ్‌ను అభినందిస్తున్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టడంతో పాటు మాదక ద్రవ్యాలను సమూలంగా అంతం చేయడానికి తనవంతు కృషి చేశారని పలువురుకొనియాడారు. విధి నిర్వహణలో ఆయన ఆయన చేసిన కృషి, పట్టుదల, విధుల పట్ల ఆయనకు ఉన్న అకుంఠిత దీక్షకు ప్రత్యేక గుర్తింపు లభించిందని చెప్పారు.

# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-పలు అభివృద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన కార్యక్రమాలు**






ఖమ్మం, మే 05, ప్రభాత వార్త : మంత్రుల పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్ట్యా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాథపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలి, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మంత్రుల పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. మంత్రులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నూతన భవనాలకు శంకుస్థాపన పూర్తిచేసిన తర్వాత కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు.అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటీ, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, దోబీ మిషనరీస్, ఎంసిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం విషయమై కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాలు, నిర్వహణ గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. టూ వీలర్, కార్లు పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా సూచికలు ప్రదర్శించాలని అన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజేశ్వర రావు, సహాయ మున్సిపల్ కమిషనర్ షఫియుల్లా, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తాం

**-మంత్రి పొన్నం ప్రభాకర్,టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ల హామీ**

రఘునాథపాలెం ప్రభాతవార్త :





పొన్నం ప్రభాకర్,మహేష్‌కుమార్‌గౌడ్‌లకు పుష్పగుచ్ఛం అందిస్తున్న లక్ష్మణ్‌గౌడ్

ఖమ్మంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాల సహకరిస్తానని బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌లు హామీ ఇచ్చారు. సోమవారం వారిని హైద్రాబాద్‌లో ఖమ్మం జిల్లా గౌడ సంఘం, గోపా సంఘాలు మాజీ ఎమ్మెల్యే బాలసాని లక్ష్మీనారాయణ, పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణగౌడ్‌ల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లాలోని ఖమ్మంలో గౌడ కమ్యూనిటీ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం విషయమై వారితో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి, పీసీసీ చీఫ్‌లు మాట్లాడుతూ .. గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తమ వంతు బాధ్యత తీసుకుంటానని, దానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం తరుపున ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాల గౌడలు అందరూ ఐక్యతగా ఉండి నిర్మాణ బాధ్యతను ముందుకు తీసుకుపోయే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మంత్రి పొన్నాల ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమరగాని వెంకన్న గౌడ్, బోలికొండ శ్రీను గౌడ్, వచ్చావాయి రవి గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, సంపేట వెంకటేశ్వర్లు గౌడ్, రఘునాథపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఆత్మ చైర్మన్ బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, మాజీ సర్పంచ్ మరియు తగరం రవీందర్, మడికంటి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక పురోగతి చెందాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు సద్విని యోగం చేసుకొని స్వస్కశక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, అలాగే మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించుకొని ఆర్థికంగా లాభాల బాటలో నడవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో దుమ్ముగూడెం మండలం అంజుబాక గ్రామానికి చెందిన శ్రీ ముత్యాలమ్మ యాష్ బ్రిక్స్ యూనిట్ సభ్యులకు రూ.5లక్షల చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు రూ.19,80,000ల సబ్సిడీతో రూ.33 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన శ్రీ ముత్యాలమ్మ యాష్ బ్రిక్స్ యూనిట్‌ను గిరిజన యువతి యువకులు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. యూనిట్ కాస్ట్ మరియు ఇటుకల తయారీ మరియు మార్కెటింగ్ సౌకర్యం గురించి యూనిట్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి 33 లక్షల కాస్ట్ తో శ్రీ ముత్యాలమ్మ యాష్ బ్రిక్స్ యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన సిమెంట్ ఇటుకలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. యూనిట్ ఏర్పాటుకు33 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 19,80,000లు సబ్సిడీ, 3,30,000 బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణము 9,90,000 అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని యువతీ యువకులు తెలిపారు . అలాగే బ్యాంకు ద్వారా తీసుకున్న రుణము ప్రతినెల సకాలంలో చెల్లిస్తే మరల యూనిట్ నడపడానికి అవసరానికి బ్యాంకు అధికారులు రుణాలు అందించడానికి ముక్కువ చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు ఉబ్బా కమలమ్మ, భద్రమ్మ, తిరుపతమ్మ, కార్తీక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాయల పుట్టినరోజు వేడుకలు

నేలకొండపల్లి, మే 5 ప్రభాతవార్త:



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జన్మదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మంగళ, డాక్టర్ కే.రాజేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు రాయపూడి నవీన్. మామిడి వెంకన్న, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, లక్కం ఏడుకొండలు, అనంతు సత్యనారాయణ, గుడిపాటి ముక్కంటి, కోడిరెక్కల వినోద్, కాశబోయిన మల్లయ్య, గట్టిగుండ్ల విజయ్, గొలుసు పవన్, మర్రి శివ, సోమనబోయిన సాయినవీన్, చిట్టెంశెట్టి వెంకటేష్ , బండి కమలాకర్, కడియాల నరేష్, తుమ్మా ధనమూర్తి, మన్నె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దారా రంగ పుట్టినరోజు సందర్బంగా మజ్జిగ పంపిణి

కల్లూరు, మే 05, ప్రభాతవార్త:



వేసవిలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం కల్పించాలి అనే సంకల్పంతో సోమవారం కల్లూరు శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగా పుట్టిన రోజు సందర్భంగా కల్లూరు బస్టాండ్ లో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరపున దారా రంగా (కాంగ్రెస్ రంగా) కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఆనందంగా, సంతోషకరంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ సందర్భంగా మజ్జిగ దాత దారా రంగకి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమంగా నివాసముంటున్న రోహింగ్యాలపైచర్యలు తీసుకోవాలి

పెనుబల్లి, మే 05, ప్రభాతవార్త:



భారతీయ జనతాపార్టీ పెనుబల్లి మండల శాఖ మండల అధ్యక్షులు బొర్రా నరసింహరావు ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు వారి ఆదేశానుసారం మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నివాసం వుంటున్న రోహింగ్యాలను (పాకిస్తానీ, బంగ్లాదేశ్ దేశస్తులు) లను గుర్తించి దేశ భద్రత దృష్ట్యా వారిని తక్షణమే దేశం విడిచి వెళ్ళేలా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల సోమవారం తహశీల్దారికి, పోలీస్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్, జిల్లా కౌన్సిలర్ ఒరుగంటి రాము, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, కోటా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలి

**- సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు డిమాండ్**

పెనుబల్లి, మే 05, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో పేద, గిరిజన, దళితులు నివాసం ఉంటున్న నివాస గృహాల మధ్యలో కార్పొరేట్ సంస్థ సెల్ టవర్ నిర్మాణం చేయటానికి ప్రయత్నం చేయటం పేద ప్రజల జీవితాలతో, పక్షాదుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు అన్నారు. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే సెల్ టవర్ ను తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం సంఘాల, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా, ప్రదర్శన నిర్వహించి, ఎమ్మార్వో గంటా ప్రతాప్ వినతి పత్రం అందజేశారు. తక్షణమే కాంట్రాక్టర్ తో మాట్లాడి సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి, సండే సత్యం, లంకపల్లి గ్రామస్తులు ఎస్ కే ఖాసింబి, ఎస్.కె రాజి, ఎస్.కృష్ణ, ఎస్కే దుర్గా, బి, రాణి, కే. నాగరత్నం, ఎస్ శేఖర్, మోలాలి, కే. నాగేశ్వరమ్మ, జాన్సి, సైదాబీ, మస్తాన్ వలి, ఎస్కే అబ్దుల్లా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల టిడిపి అధ్యక్షుడిగా సత్యనారాయణ ఎన్నిక

కామేపల్లి, మే 5 ప్రభాతవార్త:

కామేపల్లి మండల టీడీపి అ ధ్యక్షుడిగా తాళ్లగూడెం గ్రామా నికి చెందిన పుచ్చకాయల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల పరిధిలోని కొత్త లింగాల గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహిం చిన సమావేశంలో రాష్ట్ర కార్య దర్శి వెంకటరమణ,మహబూ బాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు,ఇ ల్లందు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో మండల కమిటీని ప్రకటించా రు.మండల అధ్యక్షుడిగా పు చ్చకాయల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బానోత్ దే వేందర్ నాయక్, ప్రధాన కార్య దర్శిగా సాతానిగూడెం గ్రామా నికి చెందిన ఎల్లంకి నవీన్ తో పాటు కొంత మంది సభ్యులతో కమిటీ ని ప్రకటించారు.పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరు గుతుందని ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా నూత నంగా ఎన్నికైన పుచ్చకాయల సత్యనారాయణ స్పష్టం చేశా రు.తమ కృషికి పార్టీ శ్రేణుల తో పాటు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.మండల పార్టీ అధ్యక్షుడిగా సత్యనారాయణ ఎన్నిక పట్ల పార్టీ శ్రేణులు, అభి మానులు,గ్రామస్తులు,రాజకీ య పక్షాల శ్రేణులు. మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి: ఏవో బాలాజీ

కొణిజర్ల మే 05 ప్రభాతవార్త:



మండల పరిధిలో గల భూమి కలిగిన వ్యవసాయ దారులు 01012025 నాటికి డిజిటల్ సైన్ అయిన ప్రతి రైతు మీ మీ ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ గ్రామాల పరిధిలో గల క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి ( ఏఈవో )లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ )కొరకు నమోదు చేసుకోవాలని సోమవారం స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి బాలాజీ పెద్దగోపాతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే " ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో" 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, భారత ఆహార భద్రత మిషన్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. కావున రైతుసోదరులకు తెలియజేయునది ఏమనగా రేపటి నుంచి మీ క్లస్టర్ పరిధిలోని ఏ ఈ ఓ లు వారి వారి క్లస్టర్లలోని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం అందుబాటులో ఉంటారని. కావున రైతులు మీ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం( తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూమి పాస్ పుస్తకాలు అన్నీ తీసుకొని రావాలని ) ఆధార్ లింక్ అయిన ఫోను నెంబరు తో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసుకోగలరు.రైతు లందరు తప్పకుండ రైతు రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బాలాజీ, ఏఈవో శ్రీనివాస రాజు, రైతులుపాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలుపుదల చేయాలి

**- వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం**

కారేపల్లి,మే 05 ప్రభాతవార్త:



మావోయిస్టుల అంతం పేరుతో కేంద్ర ప్రభుత్వం గిరిజనుల ప్రాణాలు తీస్తుందని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని నాను నగర్ తండాలో పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ భూక్య బావ్ సింగ్ మూడో వర్ధంతి సభ పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో భూక్య వీరభద్రం మాట్లాడుతూ...మావోయిస్టుల అంతం పేరుతో గిరిజనులను తమకు ప్రాణపదమైన అడవి నుంచి వెళ్లగొట్టి అటవీ సంపదను,ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని వ్యూహంలో భాగమే ఆపరేషన్ కగార్ అని విమర్శించారు.అటవీ హక్కుల చట్టాన్ని గిరిజనులకు ప్రత్యేకమైన 1/70 చట్టాన్ని కాలరాసే విధంగా నకిలీ గ్రామసభలు పెట్టి బెదిరించి పీసా చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనుల పట్ల, మహిళలను అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, మావోయిస్టుల సమస్యను సామాజిక సమస్యగా కాకుండా శాంతి భద్రతల సమస్యగా చూడటం దుర్మార్గమని దీనికి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మూల్యం తప్పదని అన్నారు.అటవీ హక్కుల చట్టం అమలు జరపకుండా అటవీ రక్షణ నిబంధనల చట్టం పేరుతో గిరిజనులను మోసం చేస్తుందని పేర్కొన్నారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు జరపకపోగా లబ్దిదారులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నదని తాగు,సాగు నీరు సమస్య, కరెంటు,రేషన్ కార్డులు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేరు గొప్ప ఊరు దిబ్బ మాదిరి రాష్ట్రంలో పాలన కొనసాగుతున్నదని దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని మండల కార్యదర్శి కే.నరేంద్ర పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వల్లబోయిన కొండలరావు,అజ్మీర శోభన్ బాబు,మన్యం బ్రహ్మయ్య,భీమ,భూక్య హరిచందర్,భూక్య సైదులు, మాజీ సర్పంచ్ రామ్జీ,హర్ష, తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు**

సారపాక, ప్రభాతవార్త :



మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉపాధి కార్మికులను సందర్శిస్తూ మాట్లాడుతూ... మొరం పెల్లి బంజర ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల్ని ప్రాంతానికి వెళ్లి కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి పనిని లేకుండా చేయాలనే ఆలోచనతో పని కూడా చూపించలేని పరిస్థితి, సారపాక సోంపల్లి మోతె ఇంకా మండలంలో గ్రామ పంచాయతీలో పని పెట్టే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధికారులు పని చూపించట్లేదని బడ్జెట్లో 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల డబ్బులు పని చేసిన వారికి ఇచ్చే పరిస్థితి లేక పనిని తగ్గిస్తున్నారని అన్నారు, నెల రోజులు బట్టి ఇంటికే పరిమితమైన ఉపాధి కార్మికులు రైతుల చేలల్లో పని చూపించట్లేదని గతంలో చెరువులు కుంటలు రోడ్లు ఫారెస్ట్ అడవిలో పని చూపించారని, ఇప్పుడు అవన్నీ చూపించే పరిస్థితి అధికారులకు లేదని చెబుతున్నారు, ప్రభుత్వం చెరువులలో అడవిలో రోడ్లు చేయొద్దని చెప్పారని చెప్పటం వల్ల ఉపాధి కార్మికులకి పని చూపించలేని పరిస్థితి అంతేకాదు, 300 రూపాయలు వేతనం పడే విధంగా అధికారులు చేయట్లేదని కొలతల పేరుతో చాలా దారుణంగా వ్యవహరిస్తున్నారని అన్నారు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలని సవరిస్తూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికుల్ని బానిసత్వం లోకి నెట్టేస్తున్నారు అని అని అన్నారు. ఎనిమిది గంటల పని చట్టాలని మార్చి12 గంటలకి చేస్తున్నారని అందుకు, దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె మే 20న జరుగుతుందని దానికి వ్యవసాయ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, బాల నారాయణరెడ్డి, రాజేంద్ర రెడ్డి, రామచంద్ర రెడ్డి, శివకుమారి, లీలావతి, ధనలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు